

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
ఆదివారం | 03 డిసెంబర్ 2023 | www.navatelangana.com

ముమ్మరంగా వరి కోతలు

- వెంటాడుతున్న తుఫాను
- గతం కంటే తగ్గిన దిగుబడి



8లో...

కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



6లో...

నేడే భవితవ్యం





- అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఆసక్తి
- అభ్యర్థులు, అభిమానుల్లో టెన్షన్..టెన్షన్
- ఖమ్మంలో 72 టేబుల్స్..103 రౌండ్లు
- భద్రాద్రి కొత్తగూడెంలో మొత్తం 82 రౌండ్లు
- రెండు జిల్లాల కేంద్రాల్లో ఒకేచోట లెక్కింపు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

తెలంగాణ అసెంబ్లీ సాధారణ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడనున్నాయి. నవంబర్ 30వ తేదీన ఈవీఎంలలో నిక్షిప్తమైన అభ్యర్థుల భవితవ్యం మరికొన్ని గంటల్లో వెల్లడవుతుంది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు, అభిమానుల్లో టెన్షన్ నెలకొంది. ఎగ్జిట్‌పోల్ సర్వేలన్నీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో హస్తం హవా కొనసాగుతుందని చెబుతుండటంతో ఫలితాలపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. 48 గంటల ఉత్కంఠకు నేటి మధ్యాహ్నం లోపే తెరపడనుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 185 రౌండ్లలో లెక్కింపు ప్రక్రియ కొనసాగనుంది. ఖమ్మం జిల్లాలో 12,16,796 మంది ఓటర్లు ఉండగా 10,20,087 మంది ఓటర్లు తీర్పునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెంలో 79% మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. రౌండ్ల వారీగా లెక్కింపు కొనసాగుతుంది. ఖమ్మంలో ఐదు నియోజకవర్గాలను 103 రౌండ్లలో లెక్కిస్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 82 రౌండ్లుగా చేపడుతారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని సూర్యాపేట హైవే పక్కనున్న శ్రీ చైతన్య సైన్స్ అండ్ టెక్నాలజీ (కిట్స్) కళాశాలలో లెక్కింపునకు ఏర్పాట్లు చేశారు. కొత్తగూడెంలో అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలలో మొత్తం ఐదు నియోజకవర్గాల లెక్కింపు చేపడుతారు.

మిగతా 4లో...

భద్రత కట్టుదిట్టం

- కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన నిఘా
- ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు
- ఎస్పీ డాక్టర్ వినీత్

నవతెలంగాణ-కొత్తగూడెం

అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు, ఆదివారం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని ఎస్పీ డాక్టర్ వినీత్.జి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేశామన్నారు. మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదన్నారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓట్ల లెక్కింపు కేంద్రమైన పాల్వంచ అనుబోస్ కళాశాల పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్‌తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అభ్యర్థులు, ఏజెంట్లు లెక్కింపునకు హాజరు అయ్యే అధికారులు నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటల్స్, పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



దంతేవాడ దండకారణ్యంలో పేలిన మందుపాతర

- ఇద్దరు జవాన్లకు, మీడియా ప్రతినిధికి సైతం గాయాలు

నవతెలంగాణ-చర్ల



ఛత్తీస్ గఢ్ రాష్ట్రం దంతెవాడ జిల్లాలో పోలీసులే లక్ష్యంగా మావోయిస్టు అమర్చిన మందుపాతర పేలింది. దంతెవాడ జిల్లాలోని బార్సుర్ పోలీసు స్టేషన్ పరిధిలో బ్రిడ్జి వద్ద ఈ నెల 2 నుండి 8 వరకు పిఎల్‌జిఎ వారోత్సవాలు వాడవాడలా జరపాలని మావోయిస్టులు పోస్టర్లు, బ్యానర్లు వేశారని సమాచారంతో తీయడానికి వెళ్లిన సిఆర్పిఎఫ్ 195 బెటాలియన్ కు చెందిన ఇద్దరు జవాన్లకు, ఒక మీడియా ప్రతినిధికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులను లక్ష్యంగా చేసుకుని అమర్చిన మందుపాతరను మావోయిస్టులు పేల్చిన ఘటనతో ఆ ప్రాంత ఆదివాసీ గ్రామాలు బీతరిల్లి పోయాయి. హుటాహుటిన వారిని వైద్యశాలకు పోలీసు బలగాలు తరలించి వైద్యం చేపించడం జరిగింది. శనివారం నుండి 8 వరకు పి.ఎల్.జి. ఏ మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా గ్రామగ్రామాన వారోత్సవాలు జరుపుకోవాలని ఇప్పటికే మావోయిస్టులు పిలుపు ఇచ్చిన విషయం పాఠకులకు విదితమే.



ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్

నవతెలంగాణ-ఖమ్మం

బీఆర్ఎస్ ప్రభుత్వంపై నమ్మకంతో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరును కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శనివారం ఖమ్మంలోని మమతలోని ఖమ్మం బిఆర్అఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ నివాసంలో నాయకులు, ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నన్ను ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన నాటి నుండి నా విజయం కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులకు, కార్యకర్తలకు, బిఆర్ఎస్ ప్రభుత్వంపై నమ్మకంతో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరును కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతోని ప్రజల మనసులు గెలుచుకొని మనం మళ్లీ అధికారంలోకి రావడం జరుగుతుందన్నారు. మొదటిసారి కేసీఆర్ ఎన్నికల రణంలోకి దిగినప్పుడు కేవలం 63 సీట్లతోనే ఆరోజున అధికారంలోకి రావడం జరిగిందన్నారు. 63 సీట్లతో అధికారంలోకి వచ్చినా కూడా వచ్చిన తెలంగాణను కూలదోయాలని వచ్చిన ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని వచ్చిన తెలంగాణని రెచ్చగొట్టాలని ప్రయత్నం చేశారన్నారు. మొదటి టర్మ్‌లోనే చాలా మంది ఇదే కాంగ్రెస్ నాయకులు వచ్చిన తెలంగాణను మళ్ళీ ఆంధ్రలో కలపుతామని కుట్రలు కూడా చేశారన్నారు. కానీ కెసిఆర్ అలాంటి కోట్లను చేధించి ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనుకున్న వాళ్లకే చెంపపెట్టులాగా ఓటుకు నోటు కేసులో దొంగల్ని పట్టించారని, ఈ రాష్ట్రాన్ని సుశీలమైన పాలనను అందించి మళ్ళీ రెండవసారి ఎన్నికలకు వెళ్లారని, రెండోసారి ఎన్నికలకు వెళ్ళినా కూడా మళ్లీ సమైక్య వాదులంతా కలిసి అదే కుట్రలను పన్ని వచ్చిన తెలంగాణను విఫల తెలంగాణగా చిత్రీకరించాలని కుట్రలు చేశారని పేర్కొన్నారు. అన్ని పార్టీలు కలిసి వచ్చి మహాకూటమి రూపంలో కేసీఆర్‌ని ఒంటరి చేసి ఓడించాలని శాయశక్తుల ప్రయత్నం చేశాయని, అన్ని పార్టీలు చేయని ప్రయత్నం లేదన్నారు. ఆనాడు అన్ని పార్టీలు కలిసి ఆనాడు టీఆర్ఎస్ పార్టీని ఓడించాలని ఇదే మైండ్ గేమ్ ఆడారు.. ఇదే ఎగ్జిట్ పోల్స్ ఇచ్చారు...అప్పుడు కూడా.. కానీ ప్రజల ఆశీర్వాదం బిఆర్ఎస్‌కే ఇచ్చారని గుర్తు చేశారు. కేసీఆర్ 88 సీట్లు బ్రహ్మాండంగా ఎవరూ ఊహించని విధంగా అధికారంలోకి రావటం జరిగిందన్నారు. మళ్ళీ గెలిచేది మనమే అని స్పష్టం చేశారు.

సోనుసూద్ విగ్రహం సందర్శన

గుర్రం వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లిన సోనుసూద్ బృందం

నవతెలంగాణ - బోనకల్



మండల పరిధిలో ని గార్లపాడు గ్రామంలో గల సోనుసూద్ విగ్రహాన్ని ఢిల్లీకి చెందిన సోను సూద్ బృందమైన అజ్మల్, గుల్షన్ కోహ్లి శనివారం సందర్శించారు. గార్లపాడు గ్రామంలో సోనుసూద్ విగ్రహం ఏర్పాటు చేసిన విషయం తెలుసుకున్న వారు ప్రత్యేకంగా పరిశీలించడానికి ఢిల్లీ నుంచి వచ్చారు. అనంతరం విగ్రహాన్ని ప్రతిష్ఠించిన గుర్రం వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి వారిని పలకరించి అభినందించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ గార్లపాడు గ్రామానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించటం చాలా సంతోషకరంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈసారి జరిగే సోను సూద్ పుట్టినరోజు వేడుకలకు సోను సూద్ ను తప్పకుండా గార్లపాడు గ్రామానికి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. తర్వాత గుర్రం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 14 నవంబర్ 2021న ఈ విగ్రహాన్ని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసినట్లు వారికి వివరించారు. తాను చిన్నతనం నుంచే సోనూసూద్ అంటే చాలా ఇష్టమన్నారు. కరోనా సమయంలో కూడా ఆయన చేసిన సేవలు చూసి సోనుసూద్ విగ్రహం ప్రతిష్ఠించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సోనుసూద్‌ను మా గ్రామానికి తప్పకుండా తీసుకురావాలని బృందాన్ని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ముక్కపాటి అప్పారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుగులోతు రమేష్, ముక్కపాటి వీరయ్య, కేతినేని సత్యనారాయణ, గంధం పుల్లయ్య, గంధం వంశీ, గంధం ఆనంధ్, గుర్రం వేణు, గుర్రం విష్ణు, మోదుగు అశోక్, కనకపొడి కోటి, మోదుగు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏ ప్రభుత్వం వచ్చినా ఆరోగ్యానికి అధిక నిధులు కేటాయించండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

నవతెలంగాణ- ఖమ్మం



నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ ప్రభుత్వం వచ్చినా ప్రజలకు కీలక రంగంగా ఉన్న హెల్త్‌కు అధిక నిధులు కేటాయించి ప్రజల ప్రాణాలను రక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సూచించారు. ప్రతి నెల నెలా జరుగుతున్న ఉచిత మెడికల్ క్యాంపు శనివారం మంచికంటి పంక్షన్‌లో నిర్వహించారు. డాక్టర్లు పర్యవేక్షణలో 500 మందికి షుగర్, బిపి, ఫిట్స్ పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులు అందజేశారు. కంటి, ముక్కు, గొంతు పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో విద్య, ఆరోగ్య రంగాలకు కీలక భూమిక పోషిస్తాయని, ఈ రెండింటినీ పూర్తిగా ప్రభుత్వ పర్వం చేయాలని కోరారు. ఉచితంగా విద్యార్థులకు చదువుకొనే అవకాశం ఇవ్వాలని, అలాగే ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న ఆరోగ్యరంగాన్ని ప్రభుత్వం తన ఆధీనంలో తీసుకుని నిమ్స్ లాంటి ఆధునిక హాస్పిటల్స్‌ను నిర్మించాలని కోరారు. మూడు రాష్ట్రాల నుంచి పేషెంట్లు ఖమ్మం నగరానికి వస్తున్నారు అని, వెంటనే ఖమ్మం నగరంలో నిమ్స్ తరహాలో నూతన ప్రభుత్వం హాస్పిటల్ నిర్మాణం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు సి.భారవి, కొల్లి అనుదీప్, జెట్ల రంగారావు, పిల్లలమర్రి సుబ్బారావు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, నాయకులు మాదినేని రమేష్, పి.ఝాన్సీ, బోడపట్ల సుదర్శన్, శివ నారాయణ, ఎస్‌కె.అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం, పి.వాసు, జె వెంకన్న బాబు, సిహెచ్ భద్రం, పి.కృష్ణారావు, టి.జనార్ధన్ స్వామి, టి.వెంకట్రావు, వి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల సహాయ అధ్యాపకురాలు

పి.అనితకి డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ- నేలకొండపల్లి



నేలకొండపల్లి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల భౌతికశాస్త్ర అధ్యాపకురాలు పి.అనితకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రకటించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి తెలిపారు. భౌతిక శాస్త్ర విభాగంలో ఓయూ సీనియర్ ప్రొఫెసర్ డి.కరుణ సాగర్ పర్యవేక్షణలో "స్టడీస్ ఆన్ లైట్ ఇంటెన్సిటి డిస్ట్రిబ్యూషన్ ఎట్ ది ఫోకస్ అండ్ అవుటాఫ్ ఫోకస్ ప్లేన్స్ ఆఫ్ ఆప్టికల్ సిస్టమ్స్ విత్ కాంప్లెక్స్ పీపుల్ ఫంక్షన్" అనే అంశంపై సమర్పించిన గ్రంధానికి గాను డాక్టరేట్ ను ప్రదానం చేశారన్నారు. ఆమె ప్రస్తుతం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు సహాయ అధ్యాపకురాలుగా తన సేవలను అందిస్తున్నారన్నారు. తమ కళాశాల అధ్యాపకురాలు అనిత డాక్టర్ పొందడం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ఉన్నతమైన డిగ్రీ సాధించడం పట్ల కళాశాల కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని ప్రశంసించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతితో పాటు వైస్ ప్రిన్సిపాల్ ఎన్.మాధవరావు ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది డాక్టర్ పి.అనితను అభినందించారు.



బిటెక్ విద్యార్థికి ల్యాప్‌టాప్ వితరణ

నవతెలంగాణ- వైరా

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో వైరా మండలం విప్పలమడక గ్రామానికి చెందిన బిటెక్ చదువుతున్న మేడా లీలా క్రిష్ణ ప్రసాద్‌కు ల్యాప్ ట్యాప్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ దాతలను అభినందించారు. లయన్స్ విద్యా ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత, ఉన్నత విద్యకై లాప్టాప్ అందించామని తెలిపారు. కార్యక్రమంలో జీఎంటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్‌బాబు, తోటకూర శ్రీకాంత్, పారుపల్లి కృష్ణారావు, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, కె.గోపి పాల్గొన్నారు.

'రెడ్ బకెట్ బిర్యానీ' ప్రథమవార్షికోత్సవం

నవతెలంగాణ-మధిర



మధిర పట్టణంలో రెడ్ బకెట్ వారి మొదటి వార్షికోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంలో కస్టమర్ల కోసం లక్కీ డ్రాను నిర్వహించారు. ఈ లక్కీ డ్రాలో మొదటి బహుమతి 32 ఇంచుల ఎల్ఈడీ టీవీని ఖాజీపురం షాహిద్, రెండో బహుమతి రైస్ కుక్కర్ రమేష్.జయంతి గ్రామం, మూడో బహుమతి వెంకటమ్మ మాటూరు వాటర్ కెటిల్ గెలుపొందారు. కార్యక్రమంలో రెడ్ బకెట్ బిర్యానీ యజమాని కొక్కు.సోమేష్, జంగిలి రవి కుమార్, రేనుకుంట్ల సాయి కుమార్, కోక్కు అజిత్ కుమార్ పాల్గొని బహుమతులు అందించారు.

అగ్ని ప్రమాదానికి గురైన ఆదివాసీలను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కే.బ్రహ్మాచారి

-విద్యుత్ ఘాతంతో పూరిల్లు దగ్ధం

- సుమారు ఐదు లక్షల ఆస్తి నష్టం

నవతెలంగాణ-చర్ల

మండల పరిధిలోని కలివేరు పంచాయతీ రాజ్యులీ కాలనీ గ్రామానికి చెందిన బుటారి జోగయ్యకు చెందిన పూరిల్లు విద్యుత్ ఘాతంతో పూర్తిగా కాలిపోయింది. ఆ ఆదివాసీ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కే. బ్రహ్మాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుటారి జోగయ్య, బుటారి నానెమ్మ భార్యాభర్త ఇద్దరు పొలం పనికి వెళ్లిన సమయంలో తన పూరిల్లు కి ఉన్న విద్యుత్ మీటర్ వద్ద షార్ట్ సర్క్యూట్ జరిగి గృహోపకరణాలు అన్ని పూర్తిగా ఖాళీ బూడిదయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తన ఇంట్లో మొదటి విడత పత్తి అమ్మిన డబ్బులు సుమారు మూడు లక్షలు, సుమారు తులం బంగారం, పది బస్తాల సాంబ మసూరి పాత ధాన్యం, రెండో విడత తీసిన సుమారు మూడు క్వింటాల పత్తి పూర్తిగా ఖాళీ బూడిదగడం జరిగింది. అంతేకాక ఇంట్లో ఉన్న టీవీ, బీరువాలో ఉన్న బట్టలు కూడా బూడిదయ్యాయి. వంటిమీద ఉన్న బట్టలు తప్ప ఏమీ మిగల్లేదని భార్యాభర్త సిపిఎం పార్టీ సభ్యుల ముందు మొరపెట్టుకున్నారు.

మంటలను ఆర్పిన సిఆర్పిఎఫ్ బలగాలు

గ్రామంలో ఎవరు లేకపోవడం మంటలు ఎగిసిపడుతూ ఉండగా సమీపంలో ఉన్న సీఆర్పిఎఫ్ 151 బెటాలియన్ జవాన్లు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని నీళ్లు చల్లి మంటలను అదుపు చేశారు. అప్పటికే పూర్తిగా దగ్ధమైంది. నిరుపేదలైన వారికి వెంటనే ఆర్థిక సహాయం అందించడంతోపాటు శాశ్వతంగా పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం)



అధికారులను డిమాండ్ చేసింది. ఆదివాసీ దంపతులను ఓదార్చిన వారిలో జోన్ కన్వీనర్ తాటి నాగమణి, మండల కమిటీ సభ్యులు మచ్చా రామారావు, దొడ్డిహరి నాగ వర్మ, పామారు బాలాజీ, సిపిఎం నాయకులు శ్రీను గ్రామస్తులు ఉన్నారు.



పొదెం వీరయ్యను కలిసిన కొత్వాల

నవతెలంగాణ-పాల్వంచ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్యను డీసీఎంఎస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత మొదటిసారి శనివారం భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లిపొదెంను కొత్వాల కలిసి శాలువా బొకేతో సత్కరించారు. పొదెం వీరయ్య, కాంగ్రెస్ నాయకులు దుర్గాప్రసాద్, బెల్లంకొండ వాసు లు ఈ సందర్భంగా కొత్వాలను సాదరంగా ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడనున్నదని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయని, కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి సాధ్యమని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్వాలతో పాటు పాల్వంచ మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ అశ్వారావుపేట ఎన్నికల ఇంచార్జి బద్ది కిషోర్, పాల్వంచ మండల అధ్యక్షులు కొండం వెంకన్న, నాయకులు భట్టు మురళి, యర్రంశెట్టి మధు, బత్తుల వెంకటేశ్వరావు, కందుకూరి రాము, రవూఫ్, ధారా చిరంజీవి, యువజన కాంగ్రెస్ నాయకులు హెచ్చు మధు, భూక్యా గిరిప్రసాద్, బలరాం, రఘు, హుస్సేన్, పిటేటి నరేష్, చెన్నూరి రాములి, తదితరులు పాల్గొన్నారు.

గతం కంటే పెరిగిన పోలింగ్ శాతం

- నియోజక వర్గం పోలింగ్ 86.88%

నవతెలంగాణ - అశ్వారావుపేట

తెలంగాణ సాధారణ ఎన్నికల్లో గురువారం నిర్వహించిన పోలింగ్‌లో అశ్వారావుపేట నియోజక వర్గంలో 86.88 శాతం నమోదు అయింది. గతంలో కంటే ఇది మెరుగైన పోలింగ్ గా నమోదు అయిందనే చెప్పొచ్చు. మొత్తం ఓటర్లు 1,55,961 మంది ఉండగా 1,35,501 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 76,193 మంది పురుష ఓటర్లకు గానూ 66,602 మంది ఓటు వేసారు. 79,761 మంది మహిళా ఓటర్లకు గానూ 68,895 మంది పోలింగ్ లో పాల్గొన్నారు. 7 మంది ఇతరులకు గానూ 4 మంది ఓటింగ్ లో భాగస్వామ్యం అయ్యారు.

మండలాలు వారీగా 2023 సాధారణ ఎన్నికల పోలింగ్ శాతం

మండలం	ఓట్లు	పోలిన ఓట్లు	పోలింగ్ శాతం
ములకలపల్లి	27,067	24,311	89.83
చంద్రుగొండ	23,147	20,429	88.26
దమ్మపేట	43,427	38,163	87.88
అన్నపురెడ్డిపల్లి	16,555	14,297	86.37
అశ్వారావుపేట	45,765	38,300	83.69
మొత్తం	1,55,961	1,35,501	86.88

నియోజక వర్గం వ్యాప్తంగా గత ఎన్నికల పోలింగ్ శాతం:

సంవత్సరం	మొత్తంఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
2009	1,53,271	1,25,344	81.77
2014	1,67,503	1,43,782	85.83
2018	1,43,960	1,24,747	83.65
2023	1,55,961	1,35,501	86.88



పోలింగ్ శాతం పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.



గుత్తి కోయల గ్రామాల్లో అటవీ శాఖ అధికారుల తనిఖీలు

నవతెలంగాణ-జూలూరుపాడు

అటవీ శాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారం మండలంలో పాపకొల్లు అటవీ ప్రాంతాలలో ఉన్న గుత్తి కోయల గ్రామాలలో, వారి నివాసాల్లో, అడవి జంతువుల వేటకు సంబంధించి ఏమైనా ఆధారాలుకానీ, వేటాడటానికి సంబంధించిన ఆయుధాలు కానీ, ఉచ్చులు, వలలు ఉన్నాయా, ఇతర ఆయుధాలు ఏమైనా ఉన్నాయా అని, జూలూరుపాడు అటవీ రేంజ్ అధికారి ప్రసాద్ రావు శనివారం తమ సిబ్బందితో కలిసి విస్తృత తనిఖీలు నిర్వహించారు. అలాగే అడవి జంతువులను వేటాడే వ్యక్తులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జూలూరుపాడు అటవీ రేంజ్ అధికారి ప్రసాద్ రావు గుత్తి కోయలతో మాట్లాడుతూ అడవి జంతువులను వేటాడడం చట్టరీత్యా నేరమని అన్నారు. అడవి జంతువులను స్వేచ్ఛగా తిరగ నివ్వాలని, వాటికి హాని చేసిన వేటాడిన జైలు శిక్ష తప్పదని గుత్తి కోయలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కే.లక్ష్మీ నర్సు, డిఆర్ఓ వి మల్లయ్య ఎఫ్ఎస్ఓ, ఎఫ్‌బిఓలు చింతా వెంకటేశ్వర్లు, టి.కిషన్, ఎస్.కె రహీం, బి నరసింహారావు, బి రవి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మాటూరు విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-మధిర

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగినటువంటి జిల్లా స్థాయి ఖోఖో పోటీలలో మధిర మండలం మాటూరు హైస్కూల్ విద్యార్థిని మేడిశెట్టి మహాలక్ష్మి అండర్ 17 విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ చెరుపల్లి శ్రీహరి తెలిపారు. ఈ విద్యార్థిని గత సంవత్సరం జరిగినటువంటి జాతీయస్థాయి ప్రతిభా ఉపకార వేతనాల పరీక్ష ఎన్ఎంఎంఎస్‌లో ఎంపిక కావడం జరిగిందని తెలియజేస్తూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు స్వేచ్ఛాయుత వాతావరణంలో అన్ని రంగాలలో ప్రతిభ చూపుతున్నారని హెచ్ఎమ్ శ్రీ హరి తెలిపారు. క్రీడల్లో విద్యార్థులను చక్కగా తీర్చి దిద్దుతూ ప్రత్యేక శిక్షణ అందిస్తూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యేలా కృషి చేస్తున్న పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని గుంటుపల్లి రమాదేవిని, విద్యార్థిని మేడిశెట్టి మహాలక్ష్మికి గ్రామ సర్పంచ్ మేడిశెట్టి లీలావతి, ఎంపిటిసి అడపాల వెంకటేశ్వర్లు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మేడిశెట్టి రామకృష్ణారావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

నేడు మద్యం దుకాణాలు బంద్, 144 సెక్షన్ అమలు : డీఎస్పీ రాఘవేంద్రరావు

నవతెలంగాణ-మణుగూరు

నేడు ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు డీఎస్పీ రాఘవేంద్రరావు తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో 144 సెక్షన్ విధించామన్నారు. మద్యం అమ్మకాలపై కూడా నిషేధం ఉంటుందని డి.ఎస్.పి రాఘవేంద్రరావు తెలిపారు ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు. కౌంటింగ్ సెంటర్ల వద్దనే కాకుండా బహిరంగ ప్రదేశాల్లో ఆంక్షలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమి కూడొద్దని, వీధుల్లో బాణసంచా కాల్చొద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అనాథలకు ఆర్థిక సహాయం

మణుగూరు : లయన్స్ క్లబ్ మణుగూరు ఆధ్వర్యంలో దాన, ధర్మ ట్రస్ట్ నిర్వాహకురాలు గంటా రాధ అభ్యర్థన మేరకు లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ గాజుల కోటేశ్వరరావు సహకారంతో మిట్టగూడెం గ్రామంలో ఏ ఆధారం లేని తల్లి తండ్రులను, కోల్పోయి నిరాధారంగా మిగిలిన, నలుగురు చిన్నారులకు 5500 రూపాయలు, పండ్లు చాకొలెట్లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇంకా ముందు ముందు ఈ చిన్నారులకు ఆనారోగ్య సమస్యలు వస్తే,, ఉచితంగా సేవలు అందిస్తానని చెప్పారు. దాన ధర్మ, ట్రస్ట్, నిర్వాహకులు గంటా రాధ మాట్లాడుతూ ఇకనుండి ఈ చిన్నారుల కు గార్డ్ యన్ గా వారి బాగోగులు తాను చూసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గాజుల పూర్ణ చందర్ రావు, సెక్రటరీ మీరా హుస్సేన్, గాజుల రమేష్ కుమార్, ట్రెజరర్ అడబాల నాగేశ్వరావు, ముత్తం శెట్టి నాగేశ్వరావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



జమలాపురం ఆలయానికి పోటెత్తిన భక్తులు

నవతెలంగాణ-ఎర్రుపాలెం

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. తెల్లవారు జామునే స్వామి వారికి పంచామృతాల తో సర్వాంగ అభిషేకం ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ వారికి పట్టు వస్త్రములు ధరింప జేసి, పూల మాలలు అలంకరించి ప్రత్యేక అలంకరణ గావించి అంగ రంగ వైభవంగా స్వామి వారిని భక్తులకు దర్శనం కల్పించారు. తెల్లవారు జాము నుండే ఆలయంలో వేద పండితులు సుప్రభాత సేవ, వేద పారాయణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులు స్వామి వారి ఆలయంతో పాటుగా అన్ని ఉప ఆలయాలను దర్శించుకున్నారు. స్వామి వారికి అలివేలు మంగా, పద్మావతి దేవేరులతో స్వామి వారికి నిత్య కళ్యాణం భక్తుల సమక్షంలో అర్చకులు కురవి సుబ్రహ్మణ్యం శాస్త్రి నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించారు. మహిళా భక్తులు పొంగళ్ళు చేసి స్వామి వారికి నివేదించి తమ మొక్కు బడులు తీర్చుకున్నారు. నూతన వాహనాల కొనుగోలు దారులు తమ వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ సిబ్బంది, అర్చక బృందం, భక్తులు పాల్గొన్నారు. జమలాపురం శ్రీ వెంకటేశ్వర సేవా సమితి వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో వచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఓపెన్ స్కూల్ లో ప్రవేశాలకు గడువు పెంపు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

తెలంగాణ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు గడువు పొడిగించినట్లు దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉపాధ్యాయుడు ఓపెన్ ఇంటర్, టెన్త్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ కలం సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యా శాఖా అధికారి వేంకటేశ్వరాచారి ఉత్తర్వుల మేరకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 11 లోపు ఆన్‌లైన్ ద్వారా గానీ, అభ్యసన కేంద్రంలో గానీ సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరాలకు 94909 08837 అనే ఫోన్ నంబర్‌ని సంప్రదించాలని సూచించారు.

స్విమర్స్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం

నవ తెలంగాణ-మధిర

పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్విమ్మింగ్ సభ్యులందరూ కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, చింతల అప్పారావు, భూక్య హనుమ, చుక్కా రాంబాబు, బజాజ్ సాంబి రెడ్డి, ఊటుకూరు భాస్కరరావు, షేక్ సుకూర్, ఒట్టే సైదులు, అబ్దుల్ హనీఫ్ చిధిరాల సత్యనారాయణ, ఇన్ స్టైల్ రాము, చింతల నాగేశ్వరరావు, నిస్సి హరిణి తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో 'అడిప్ స్కీం'

చిన్నారులకు వినికిడి లోపం నుంచి విముక్తి

రూ.10 లక్షల విలువైన కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ ఉచితం

బుగ్గవీటి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పి.గ్రీష్మ

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



పుట్టుకతో వినికిడి, మాటలు రాని ఐదేళ్లలోపు పిల్లలకు ఇప్పుడు అత్యంత అధునాతనమైన కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ అందుబాటులోకి వచ్చిందని ఖమ్మంలోని బుగ్గవీటి ఈఎన్‌టీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పి.గ్రీష్మ తెలిపారు. దాదాపు రూ.10లక్షల విలువైన ఈ సర్జరీని కేంద్ర ప్రభుత్వ 'ఏడీపీ' స్కీంతో హైదరాబాద్‌లోని తమ అమృత ఈఎన్‌టీ, హెడ్ అండ్ నెక్ హాస్పిటల్‌లో ఉచితంగా చేస్తామన్నారు. ఖమ్మంలో గ్రీష్మ 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

5 ఏళ్లలోపు పిల్లలకు మాత్రమే...

ఐదేళ్లలోపు పిల్లలకు 90% వినికిడి లోపం ఉంటే ఇంప్లాంట్ హియరింగ్ ఎయిడ్ కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ అవసరం ఉంటుంది. దీని ద్వారా పిల్లలకు వినపడేలా...మాటలు నేర్చుకునేలా చేయవచ్చు.

అడిప్ స్కీం గురించి...

ఈ అధునాతన వైద్యానికి రూ.10 లక్షల వరకు ఖర్చు వస్తుంది. నిరుపేదలు ఈ వైద్యాన్ని పొందడం ఖర్చుతో కూడుకున్న పని. కాబట్టి కేంద్ర ప్రభుత్వం అడిప్ స్కీంను అందుబాటులోకి తెచ్చింది. ఈ స్కీం కింద అప్రూవ్డ్ ఆస్పత్రుల్లో కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చేస్తారు. హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులోని జేఎన్‌టీయూ హైటెక్ సిటీ రోడ్డులో ఉన్న తమ హాస్పిటల్ అమృత ఈఎన్‌టీ, హెడ్అండ్‌నెక్ హాస్పిటల్‌లో ఈ సౌకర్యం ఉన్నట్లు తెలిపారు. వివరాల కోసం వాట్సప్ నంబర్ 8978152606 ను సంప్రదించవచ్చు. ఈ స్కీంలో ఎన్‌రోల్ చేసుకునేందుకు గాను డాక్టర్ బుగ్గవీటి నర్సింహారావు మూడో వర్ధంతి సందర్భంగా ఉచిత ఓపీ సౌకర్యం కల్పించాం. ఇక్కడ టెస్టులు చేసి వినికిడి లోపం ఉన్న వారి వివరాలను ముంబయి పంపుతాం. అక్కడి నుంచి అనుమతి వచ్చాక హైదరాబాద్‌లోని మా హాస్పిటల్‌లో చికిత్స చేస్తాం.



ఎండిన వరి...రూ.21కోట్లు పెట్టుబడి నష్టం

కలసిరాని ప్రకృతి

నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతుల వేడుకలు

నవతెలంగాణ-కల్లూరు

ఎన్నో ఆశలతో ఖరీఫ్‌లో పంటలను సాగు చేస్తే ప్రకృతి అనుకూలించకా వర్షాలు పడక వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయి పెట్టుబడి రూపంలోనే 21 కోట్ల రూపాయలు రైతన్న నష్టపోయి కంట కన్నీరు పెడుతున్నారు. ప్రకృతి అనుకూలించి వర్షాలు పడి సాగర్ డ్యామ్ నిండితే ప్రతి సంవత్సరం రెండు పంటలు పండించేవారు. ప్రతి సంవత్సరం లాగానే ముందస్తుగా పంటలు సాగు చేస్తే ఆగస్టు నెలలో సాగర్ డ్యాం నిండి సాగర్ జలాలు విడుదల చేసేవారు. అదే విధంగా ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం ముందస్తుగా పంటలు సాగు చేయాలని పిలుపునివ్వటం, దీనితోడు మే నెలలో వర్షాలు పడటంతో పొలాలు దుకులన్నీ జూన్‌లోనే వెదచల్లె పద్ధతితో వరి సాగు చేశారు. జూన్, జూలై నెలలో అడపాదడపా వర్షాలు పడటంతో పంటల సాగుకు శ్రీకారం చుట్టారు. ఆగస్టు నెలలో కనీసం సాధారణ వర్షపాతం కూడా నమోదు కాకపోవడం సాగర్ డ్యాంలోకి నీరు రాకపోవడం రైతులకు శాపంగా మారింది. మండలంలో 30 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. చెరువుల, విద్యుత్ మోటర్లు కింద 15,000 ఎకరాలు, సాగర్ ఆయకట్టు కింద 15 వేల ఎకరాలు సాగు చేయడం జరిగింది. సుమారు 15000 ఎకరాలు ఎండిపోవడంతో రైతులు పెట్టుబడి నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చింది. తొలి దశలో 2000 ఎకరాల్లో ఎకరానికి పదివేల చొప్పున సాగు కోసం పెట్టిన పెట్టుబడి రెండు కోట్లు నష్టపోయారు. 8 వేల ఎకరాల్లో వరి పైరు ఏపుగా పెరిగి సెప్టెంబర్లో సాగునీరు రాక వర్షాలు పడక ఎకరానికి 12000 పెట్టుబడి పెట్టి సుమారు తొమ్మిది కోట్ల రూపాయలు పెట్టుబడి రూపంలో నష్టపోయారు. పొట్ట దశ కొచ్చి కంకి వేసే సమయంలో పెట్టుబడి అంతా పెట్టి సాగునీరు లేక సుమారు 5000 ఎకరాల్లో పంట ఎండిపోవడంతో ఎకరానికి 20 వేలు రూపాయలు పెట్టుబడి పెట్టి సుమారు పదికోట్ల రూపాయలు నష్టపోయారు. చేసేది ఏమి లేక పశువుల మేపారు. ఈ విధంగా అప్పులు చేసి పెట్టిన పెట్టుబడి కనీస రూపాయి తిరిగి రాకుండా వరి గడ్డి గూడా మిగలకుండా పెట్టుబడి రూపంలో 21 కోట్ల రూపాయలు నష్టపోయారు. రైతులు అప్పు చేసి పెట్టిన పెట్టుబడులు నష్టపోవడంతో కంట కన్నీరు పెడుతున్నారు. ప్రభుత్వం ప్రకృతి విపత్తు కింద కనీసం నష్టపోయిన పెట్టుబడులు చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నలు వేడుకుంటున్నారు.

నేడే భవితవ్యం

- అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఆసక్తి
- అభ్యర్థులు, అభిమానుల్లో టెన్షన్..టెన్షన్
- ఖమ్మంలో 72 టేబుల్స్..103 రౌండ్లు
- భద్రాద్రి కొత్తగూడెంలో మొత్తం 82 రౌండ్లు
- రెండు జిల్లాల కేంద్రాల్లో ఒకేచోట లెక్కింపు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ అసెంబ్లీ సాధారణ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడనున్నాయి. నవంబర్ 30వ తేదీన ఈవీఎంలలో నిక్షిప్తమైన అభ్యర్థుల భవితవ్యం మరికొన్ని గంటల్లో వెల్లడవుతుంది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు, అభిమానుల్లో టెన్షన్ నెలకొంది. ఎగ్జిట్‌పోల్ సర్వేలన్నీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో హస్తం హవా కొనసాగుతుందని చెబుతుండటంతో ఫలితాలపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. 48 గంటల ఉత్కంఠకు నేటి మధ్యాహ్నం లోపే తెరపడనుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 185 రౌండ్లలో లెక్కింపు ప్రక్రియ కొనసాగనుంది. ఖమ్మం జిల్లాలో 12,16,796 మంది ఓటర్లు ఉండగా 10,20,087 మంది ఓటర్లు తీర్పునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెంలో 79% మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగం చుకున్నారు. రౌండ్ల వారీగా లెక్కింపు కొనసాగుతుంది. ఖమ్మంలో ఐదు నియోజక వర్గాలను 103 రౌండ్లలో లెక్కిస్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 82 రౌండ్లుగా చేపడుతారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని సూర్యాపేట హైవే పక్కనున్న శ్రీ చైతన్య సైన్స్ అండ్ టెక్నాలజీ (కిట్స్) కళాశాలలో లెక్కింపునకు ఏర్పాట్లు చేశారు. కొత్తగూడెంలో అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలలో మొత్తం ఐదు నియోజకవర్గాల లెక్కింపు చేపడుతారు.

లెక్కింపు విధానం...

లెక్కింపు చేపట్టే సిబ్బంది ఉదయం 6.30 గంటల కల్లా కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని జిల్లాల ఎన్నికల అధికారులు ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలోని కౌంటింగ్ కేంద్రంలో తొలుత పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారు. అనంతరం అరగంట తర్వాత ఈవీఎంలోని ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. ఓట్లను లెక్కిచడానికి ప్రతి నియోజకవర్గంలో 14 టేబుళ్లు, పోస్టల్ బ్యాలెట్ కోసం అదనంగా మరో టేబుల్ ఏర్పాటు చేస్తారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువగా ఉంటే, ఈవీఎంతో కలిపి సమాంతరంగా లెక్కిస్తారు. ఓట్ల లెక్కింపు నుంచి ఎన్నికల ఫలితాల వెల్లడి వరకు రిటర్నింగ్ అధికారే సర్వాధికారి, పార్టీ అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు, ఎలక్షన్ ఏజెంట్లను రిటర్నింగ్ అధికారి లెక్కింపు కేంద్రంలోకి అనుమతిస్తారు. ఒక్కో కౌంటింగ్ కేంద్రంలోకి 14 మందికి మించకుండా కౌంటింగ్ ఏజెంట్లను అనుమతిస్తారు. ఈవీఎంల సీల్ సరిగా ఉందా? లేదా? ట్యాంపరింగ్ వంటివి ఏమైనా జరిగాయా? నిర్ధారించుకున్నాకే లెక్కింపు చేపడుతారు. ప్రతీ టేబుల్ మీద బ్లూ పాయింట్ పెన్ ఫారం 17 సీలోని పార్ట్ టూ పేపర్ ఉంచాలి. కౌంటింగ్‌కు ముందు 17 సీ ఫారం ఆధారంగా పోలైన ఓట్లు, ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్లు సమానంగా ఉన్నాయో...లేదో సరిచూసుకుంటారు. వాటిని నోట్ చేసుకోవడంతో పాటు ఏజెంట్లకు చూపించి సంతకాలు చేయిస్తారు. ఈవీఎంల సీళ్లు తొలగించి రిజల్ట్ బటన్ నొక్కుతారు. అప్పుడు అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయో తెలుస్తుంది. ఒక్కో రౌండ్లో అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయో బోర్డుపై రాస్తారు.





భద్రాద్రి కొత్తగూడెంలో...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో మొత్తం 244 బూత్‌ల్లో 1,98,402 ఓట్లకు గాను 1,58,978 ఓట్లు పోలయ్యాయి. వీటిని 18 రౌండ్లుగా లెక్కిస్తారు. ఇల్లెందులో 241 బూతుల్లో 2,19,569 ఓట్లకు గాను 1,76,569 ఓట్లు పోలయ్యాయి. వీటిని 18 రౌండ్లుగా లెక్కిస్తారు. కొత్తగూడెంలో 2,43,846 ఓట్లలో 253 బూత్‌లలో 1,86,347 ఓట్లు పోలయ్యాయి. వీటిని 19 రౌండ్లుగా లెక్కిస్తారు. అశ్వారావుపేటలో 1,55,961 ఓట్లకు గాను 1,35,497 ఓట్లు పోలయ్యాయి. 184 బూతులను 14 రౌండ్లుగా లెక్కిస్తారు. భద్రాచలంలో 1,48,661 ఓట్లకు గాను 1,17,447 ఓట్లు 176 పోలింగ్ స్టేషన్‌లలో నమోదు కాగా వీటిని 13 రౌండ్లుగా విభజించారు. మొత్తం 7,75,109 ఓట్లను 82 రౌండ్లుగా లెక్కిస్తారు.

ఖమ్మం జిల్లాలో లెక్కింపు ఇలా...

ఖమ్మం జిల్లాలో 12,16,796 ఓట్లలో 10,20,087 ఓట్లు 1,456 బూత్‌లలో నమోదయ్యాయి. వీటిని 103 రౌండ్లుగా విభజించారు. ఖమ్మం నియోజకవర్గంలో 2,30,724 ఓట్లు 355 బూత్‌లలో వేశారు. వీటిని 25 రౌండ్లుగా లెక్కిస్తారు. పాలేరులో 289 బూత్‌లలో 2,14,810 ఓట్లు పోలయ్యాయి. వీటిని 20 రౌండ్లుగా లెక్కిస్తారు. మధిరలో 286 బూత్‌లలో 1,94,615 ఓట్లు నమోదయ్యాయి. వీటిని 19 రౌండ్లుగా విభజించారు. వైరాలో 252 కేంద్రాల్లో పోలింగ్ జరిగింది. 1,67,389 ఓట్లు పోలయ్యాయి. వీటిని 18 రౌండ్లుగా విభజించారు. సత్తుపల్లిలో 2,12, 549 ఓట్లు 292 బూత్‌లలో పోల్ కాగా 20 రౌండ్లుగా వీటిని లెక్కిస్తారు.

టెన్షన్...టెన్షన్...

ఓట్ల లెక్కింపు నేపథ్యంలో అందరిలోనూ టెన్షన్ నెలకొంది. ఎవరు గెలుస్తారు...ఎవరు ఓడతారోనని అందరూ ఊపిరి బిగబట్టి ఎదురుచూస్తున్నారు. అభ్యర్థులు, ఆయా పార్టీల కార్యకర్తలు, అభిమానుల్లో మాత్రం నరాలు తెగే ఉత్కంఠ నెలకొంది. ఫలితాలపై ఇప్పటికే రూ.కోట్లలో బెట్టింగ్‌లు జరిగాయి. ఉమ్మడి జిల్లాలో పాలేరు, ఖమ్మం నియోజకవర్గంపైనే అధికమొత్తంలో బెట్టింగ్‌లు జరిగినట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఏ పార్టీ అధిక స్థానాలు సాధిస్తుంది..? ఎవరు అధికారంలోకి వస్తారు? సీఎం అయ్యేది ఎవరు? ఇలా అన్ని అంశాలపై బెట్టింగ్‌లు జోరుగా సాగుతున్నాయి. అందరూ ఉదయం 8 గంటల నుంచే టీవీలకు అతుక్కుపోయి ఉండనున్నారు.



c m y k

తీర్పుకు వేళాయె

- ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం
- నేడే తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
- ఉదయం 8 గంటలకు కౌంటింగ్
- స్ట్రాంగ్ రూమ్‌కు భారీ బందోబస్తు
- టెన్షన్‌లో రాజకీయ పార్టీల అభ్యర్థులు
- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా, జిల్లా ఎస్పీ వినీత్

నవతెలంగాణ-పాల్వంచ

భద్రాద్రి కొత్తగూడెం ఐదు నియోజకవర్గాల శాసనసభ ఎన్నికలు అభ్యర్థుల గెలుపు ఓటముల తీర్పు ఆదివారం తేలనుంది. ఓట్ల లెక్కింపుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని అను బోస్ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని ఐదు నియోజకవర్గాల ఈవీఎంలను భారీ బందోబస్తు నడుమ ఉంచారు. వాటికి మూడంచల భద్రత కల్పించారు. జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల, జిల్లా ఎస్పీ వినీత్‌లు శనివారం స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ విధులు నిర్వహించే సిబ్బంది



ఉదయం 6 గంటలకు కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటల నుండి ప్రారంభమవుతుందని తెలిపారు.



భద్రాది కొత్తగూడెం జిల్లా

110 పినపాక

మొత్తం ఓట్లు 1,98,402, పోలైన ఓట్లు 1,58,978, పోలింగ్ బూత్‌లు 244, 18 రౌండ్లు.

111 ఇల్లందు

మొత్తం ఓట్లు 2,19,569, పోలైన ఓట్లు 1,76,840, పోలింగ్ బూత్‌లు 241, 18 రౌండ్లు

కొత్తగూడెం

మొత్తం ఓట్లు 2,43,846, పోలైన ఓట్లు 1,86,347, పోలింగ్ బూత్‌లు 253, 19 రౌండ్లు

118 అశ్వారావుపేట

మొత్తం ఓట్లు 1,55,961, పోలైన ఓట్లు 1,35,497, పోలింగ్ బూత్‌లు 184, 14 రౌండ్లు

119 భద్రాచలం

మొత్తం ఓట్లు 1,48,661, పోలైన ఓట్లు 1,17,447, పోలింగ్ బూత్‌లు 176, 13 రౌండ్లు

మొత్తం ఓట్లు 9,66,439, పోలింగ్ బూతులు 1,098, పోలైన ఓట్లు 7,75,109, మొత్తం 82 రౌండ్లు.

ప్రతి నియోజకవర్గంలోనూ ఓట్లు లెక్కింపు 14 టేబుల్ ఏర్పాటు చేశారు. ఒక్కొక్క టేబుల్‌కు14 పోలింగ్ స్టేషన్‌లు కేటాయించారు. వాటి పర్యవేక్షణకు 18 బృందాలను నియమించారు. ఒక్కో బృందంలో మైక్రో అబ్జర్వర్, ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్‌ను నియ మించారు. ఓట్ల లెక్కింపును వీక్షించేందుకు కళాశాల ఆవరణలో ఎల్ఈడి టీవీని ఏర్పాటు చేశారు. పినపాక, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వరావు పేట, భద్రాచలం, కౌంటింగ్‌కు ఏర్పాట్లు చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్ర వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు పై సిబ్బందికి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తగిన సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడ ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం పలు సూచనలు చేశారు. పోలింగ్ కౌంటింగ్ కేంద్రాన్ని పలు రాజకీయ పార్టీలు సందర్శించారు. ఓట్ల లెక్కింపు విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

భద్రాద్రి బాద్ షా ఎవరో...







- హోరా హోరిగా కొనసాగునున్న భద్రాచలం కౌంటింగ్

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

గత నెల 30 న జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నేడు విడుదల కానున్న నేపథ్యంలో భద్రాచలం ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది. పాల్వంచ పట్టణంలోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో భద్రాచలం నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని కట్టుదిట్టమైన భద్రతల నడుమ నేడు లెక్కించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అనుకూల పవనాలు విస్తున్నప్పటికీ భద్రాచలంలో మాత్రం భిన్నంగా హోరా హోరి పోరు తప్పదని స్పష్టమవుతుంది.భద్రాచలం నియోజకవర్గం ఐదు మండలాలకు గాను 1,48661 ఓట్లు ఉండగా 1,17,447 ఓట్లు పోలైనట్టుగా ఎన్నికల అధికారి ప్రకటించారు. వాజేడు మండలంలో 18,680 ఓట్లకుగాను 16,450 ఓట్లు పోలైనవి, వెంకటాపురం మండలంలో 24,500 ఓట్లకుగాను 20,694 ఓట్లు పోలైనట్లుగా రిటర్నింగ్ అధికారి తెలియజేశారు. అదేవిధంగా చర్ల మండలంలో 31, 236 ఓట్లకుగాను 26,216 ఓట్లు పోల్ అయినవి. అదేవిధంగా దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా 34,650 ఓట్లు ఉండగా 30064 ఓట్లు పోలైనవి. నియోజకవర్గ కేంద్రమైన భద్రాచలం పట్టణంలో 39,586 ఓట్లు ఉండగా 24,015 ఓట్లు పోలేనట్టుగా ఎన్నికల అధికారి తెలియజేశారు. భద్రాచల నియోజకవర్గం వ్యాప్తంగా 79% ఓటర్లు తమ ఓటు హక్కుని వినియోగించుకున్నట్టుగా అధికారులు తెలియజేశారు. భద్రాచలం గడ్డపై తొలిసారి గులాబీ జెండా ఎగరేయాలి అన్న లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ ఓటర్లకు విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేసిందన్న ఆరోపణలు వినబడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య సైతం ఈసారి గెలిస్తే ఖచ్చితంగా మంత్రి పదవి చేపట్టవచ్చు అన్న అంచనాలతో ఖర్చులకు ఏమాత్రం వెనకాడ లేదని గుసగుసలు వినపడుతున్నాయి. మరోపక్క గతంలో సీపీఐ(ఎం) ప్రజాప్రతినిధులు అందించిన నిజాయితీ నిస్వార్థ పాలనను ప్రచారస్త్రాలుగా మలుచుకొని కార్యకర్తల బలంతో ఎన్నికల బరిలో దిగిన సీపీఐ(ఎం) సైతం ఈ ఎన్నికలలో తీవ్ర ప్రభావాన్ని చూపించవచ్చని రాజకీయ అంచనా. ఏది ఏమైనప్పటికీ హోరా హోరిగా జరిగిన త్రిముక ఎన్నికల పోటీలో ఎవరు గెలుపొందిన స్వల్ప మెజార్టీతోనే గెలిచే అవకాశాలు ఉన్నాయని స్పష్టమవుతుంది. బిజెపి ఇతర స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ ఆ ప్రభావం ఎక్కడ కనిపించలేదని అర్థమవుతుంది. ఈ నేపథ్యంలో నేడు భద్రాచలం నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్న నేపథ్యంలో భద్రాచలం నియోజవర్గంలో గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టే ఎమ్మెల్యే ఎవరని సర్వోత్తర చర్చ కొనసాగుతుంది.

బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం

- ఎంతో అభివృద్ధి చేశా
- సహకరించిన అందరికీ కృతజ్ఞతలు
- ఎమ్మెల్యే అభ్యర్థిని హరిప్రియ



నవతెలంగాణ-ఇల్లందు

నేడు తీర్పు ఇవ్వనున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేది ప్రజలేనని, బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని హరిప్రియ అన్నారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్లోని ఎన్నికల కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎంతోమంది నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు సోషల్ మీడియా ఎన్నికల సమయంలో వివిధ పార్టీల నుండి చేరిన నాయకులు, విజయం కోసం ఎంతో కృషి చేశారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో నమ్మకంతో వెన్నంటే ఉండి ప్రజా ప్రతినిధులు నాయకులు పార్టీని నడిపించారన్నారు. 70 ఏళ్లలో చేయని అభివృద్ధిని రెండు సంవత్సరాల్లోనే ప్రజల సహకారంతో చేయగలిగామని చెప్పారు.



బాలికల వసతి గృహం ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-కొత్తగూడెం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శనివారం కొత్తగూడెం జిల్లా కోర్టు వెనుకాల ఉన్న షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ, బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహం పరిసర ప్రాంతాలతో పాటు సౌచాలయాలను పరిశీలించారు. వసతి గృహం వంట శాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ వివరాలను హాస్టల్ నిర్వాహకురాలు బి.సునీతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ.. భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా....? అని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహం తరగతి గదులను, ఫ్యాన్లు, తాగునీరు, ఆహార పదార్దాలు వండేందుకు సిద్ధంగ ఉన్న సరుకులను పరిశీలించారు. వసతి గృహం సౌకర్యాల పట్ల న్యాయమూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్‌రావు, మెండు రాజమల్లు పాల్గొన్నారు.

హోమ్ పోలింగ్ ప్రభావం

- పెరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఎన్నికల సంస్కరణల్లో భాగంగా ఈ దఫా ఎన్నికల్లో వృద్దులు, వికలాంగులకు హోమ్ పోలింగ్ విధానంలో ఓటు వినియోగం కల్పించడంతో గత ఎన్నికల్లో కంటే ఈ సారి ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు గణనీయంగా పెరిగాయి. ఈ ఎన్నికల్లో ఉపాధ్యాయులు 564, వృద్దులు, వికలాంగులు 167, సర్వీస్ ఓటర్లు 15 మంది మొత్తం 746 మంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ విధానం వినియోగించుకున్నారు. 2009లో 248, 2014లో 478, 2018 లో 364, 2023 లో 746 మంది పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

సంవత్సరం	పోస్టల్ బ్యాలెట్ ఓట్లు
2009	248
2014	478
2018	364
2023	746



హోమ్ పోలింగ్‌పై విస్తృత ప్రచారం కల్పిస్తే వృద్దులు, వికలాంగుల ఓట్లు ఇంకా పెరిగే అవకాశం ఉంది.


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
06
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | డిసెంబర్ 03- 2023 | www.navatelangana.com

గూడెం ఓటర్లు...ఏ 'రావు'కి పట్టంకట్టునో...!

- నేడే అభ్యర్థుల జాతకాలు వెల్లడి
- గెలుపు ధీమాలో అన్ని అన్ని పార్టీల అభ్యర్థులు

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం నియోజకవర్గంలో నవంబర్ 30వ తేదీన జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నేడు వెలువడనున్నాయి. కొత్తగూడెం నియోజకవర్గంలో 30 మంది అభ్యర్థులు ఎమ్మెల్యే బరిలో ఉండగా ప్రధానంగా మూడు పార్టీల అభ్యర్థుల మధ్య ప్రధాన పోటి జరిగిందని చెప్పాలి. అధికార పార్టీ ఎమ్మెల్యేగా వనమా వెంకటేశ్వరరావు 'కారు' గుర్తుపై బరిలో నిలవగా, కాంగ్రెస్, టిడిపి, సీపిఎం, సిపీఐ ఎన్‌డి ప్రజాపంథా, టిజేఎస్ పార్టీల మద్దతతో బరిలో ఉన్న సిపిఐ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు పోటీలో ఉన్నారు. వీరితోపాటు బీఎస్పీ, స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ ప్రధానంగా వనమా వెంకటేశ్వరరావు, కూనంనేని సాంబశివరావు, జలగం వెంకటరావు "రావు"ల మధ్య త్రిముఖ పోటీ జరిగింది. ఎన్నికల ప్రచారం పూర్తిస్థాయిలో హోరెత్తించినప్పటికీ పోలింగ్ సమయంలో కొన్ని పార్టీలు చతికిల పడ్డాయని, అభ్యర్థులకు తాయిలాల పంపిణీలో వెనకడుగు వేశారని, ప్రజల నుండి నిరాశ వెల్లువెత్తడంతో పార్టీలకు చుక్క ఎదురైంది. ప్రధానంగా అధికార పార్టీ ఎమ్మెల్యేగా బరిలో ఉన్న వనమా వెంకటేశ్వరరావు ఈసారి సైతం గెలిచి అధికారాన్ని దక్కించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. గత పది ఏండ్లుగా అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్య తి రేకత, రాష్ట్ర వ్యా ప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తున్న క్రమంలో స్థానికంగా కాంగ్రెస్, టిడిపి, సీపిఎం, సిపీఐ ఎన్‌డి ప్రజాపంథా, టిజేఎస్ పార్టీల మద్దతతో బరిలో ఉన్న సిపిఐ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గెలుపు తధ్యమని వారు భావిన్నున్నారం.



2014లో తెలంగాణ సెంటిమెంట్‌తో ఎమ్మెల్యేగా గెలిచిన జలగం వెంకటరావు గెలిచారు. 2018లో ఓటమి పాలైన ఆయన నియోజకవర్గం ప్రజలకు దూరంగా ఉండడం, 2023లో మరోసారి అభివృద్ధి, నో దందా...నో చందా.. నినాదంతో బరిలో నిలిచారు.

ఏ "రావు" పీఠం

కొత్తగూడెం నియోజకవర్గంలో ఇప్పటివరకు అనేక పర్యాయాలుగా పేరు చివర "రావు" పేరుతో ఉన్న అభ్యర్థులే ఎక్కువగా బరిలో నిలిచారు.. గెలిచారు. తొలుత పాల్వంచ నియోజకవర్గం ఆ తర్వాత 1978 అనంతరం కొత్తగూడెం నియోజకవర్గం ఏర్పడింది. ఇప్పటి వరకు 10 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. తొమ్మిది సార్లు పేరు చివర రావు ఉన్న వారే గెలుపు సాధించారు. 1978లో నియోజకవర్గంలో తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో చేకూరి కాశయ్య జనతా పార్టీ అభ్యర్థిగా గెలుపొందారు. 1983లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కోనేరు నాగేశ్వరరావు గెలుపొందారు. అనంతరం 1985లో సైతం కోనేరు నాగేశ్వరరావు టిడిపి అభ్యర్థిగా గెలుపొందారు. 1989లో వనమా వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందారు. 1994లో మరోసారి కోనేరు నాగేశ్వరరావు టిడిపి అభ్యర్థిగా గెలుపొందారు. 1999లో వనమా వెంకటేశ్వరరావు కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. 2004లో కాంగ్రెస్ అభ్యర్థిగా వనమా వెంకటేశ్వరరావు గెలిచారు. తరువాత 2009లో కూనంనేని సాంబశివరావు సిపిఐ అభ్యర్థిగా గెలుపొందారు. 2014 తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత తొలిసారిగా జరిగిన ఎన్నికల్లో 2014లో జలగం వెంకటరావు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందారు. 2018లో జరిగిన ఎన్నికల్లో వనమా వెంకటేశ్వరరావు కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. ప్రస్తుతం 2023 ఎన్నికల్లో గతంలో ఎన్నికల్లో గెలుపొంది, ఓటమి చవిచేసిన అభ్యర్థులు ఈసారి బరిలో ఉన్నారు. ఇప్పటి వరకు జరిగిన ఈ ఎన్నికల్లో అభ్యర్థుల పేరు చివరన "రావు" అని ఉన్నవారే గెలుపు బాటలో నిలిచారు. వనమా వెంకటేశ్వరరావు, కూనంనేని సాంబశివరావు, జలగం వెంకటరావులు ఈ సారి 2023 నవంబర్ 30వ తేదీన జరిగిన ఎన్నికల్లో పోటీలో ఉన్నారు. ఆదివారం కౌంటింగ్ జరగనుంది. ఈ కౌంటింగ్‌లో ఈసారి కొత్తగూడెం ఓటర్లు ఏ "రావు" గారిని అధికార పీఠంపై నిలబెట్టనున్నారో...వేడిచూడాలి.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

నవతెలంగాణ-పినపాక

తెలంగాణలో నేడు ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లలో భాగంగా పినపాక, కరకగూడెం మండలాల పరిధిలో సెక్షన్ 144 విధించామని సీఐ శివప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో ఆయన మాట్లాడుతూ మద్యం అమ్మకాలపై కూడా నిషేధం ఉంటుందన్నారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు. కౌంటింగ్ సెంటర్ల వద్దనే కాకుండా బహిరంగ ప్రదేశాల్లో ఆంక్షలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. ఐదుగురి కంటే ఎక్కవ మంది గుమి కూడొద్దని, వీధుల్లో బాణసంచా కాల్చొద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

చంద్రుగొండ : ఎన్నికల లెక్కింపు నేపథ్యంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్ఐ మాచినేని రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డీజేతో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం, సమూహముగా ద్విచక్ర వాహనాలపై తిరగడం, బాణా సంచాలు కాల్చడం వంటి కార్యక్రమాలు చట్టరీత్య నేరమన్నారు. ఆదివారం ఉదయం 6 గంటల నుండి సోమవారం ఉదయం 6 గంటల వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని, మండలంలోని వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు గమనించి సహకరించాలని పేర్కొన్నారు.

ఇల్లందు : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నేడు ఓట్ల లెక్కింపు కార్యక్రమం పాల్వంచలో జరుగుతోందని, అమల్లో 144 సెక్షన్ ఉందని, 5వ తేదీ వరకు ఎన్నికల కోడ్ ఉన్నందున విజయోత్సవ ర్యాలీ, డీజేలు పెట్టి బైక్ ర్యాలీలు చేయడం, బాణాసంచాలు కాల్చడం, ప్రజలు ఒకే చోట గుమిగూడటం చట్టరీత్యా నేరం అని సీఐ కరుణాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం అమ్మకాలపై కూడా నిషేధం విధించినట్టు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయి. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పోలీస్ శాఖ వారికి సహకరించవలసిందిగా కోరారు.

భద్రాచలం రూరల్ : నేడు ఉదయం నుండి ఎన్నికల లెక్కింపు కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో భద్రాచలం పట్టణంలో ఏ రాజకీయ పార్టీగాని ఎటువంటి విజయోత్సవ ర్యాలీ, డీజేలు పెట్టి బైక్ ర్యాలీలు చేయడం, బాణాసంచాలు కాల్చడం, వంటి కార్యక్రమాలకు చేపట్టవద్దని భద్రాచలం పట్టణ సిఐ నాగరాజురెడ్డి పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమూల్‌లో ఉన్నందున ప్రజలు ఒకే చోట గుమ్ముగూడటం చట్టరీత్యా నేరం ఈనెల 5వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. 144 సెక్షన్ అమల్లో ఉందని ప్రజలకు తెలియజేస్తున్నాము అని తెలియజేశారు. ప్రజలు పోలీస్‌శాఖ వారికి సహకరించవలసిందిగా ఆయన కోరారు. మద్యం అమ్మకాలపై కూడా నిషేధం అమల్లో ఉందని ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉన్నందున నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోన బడతాయని నాగరాజురెడ్డి ప్రజలకు తెలియజేశారు.

దుమ్ముగూడెం : అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఈనెల 5వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని, గెలుపొందిన రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించేందుకు ఎటువంటి అనుమతి లేదని సిఐ దోమల రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయోత్సవ ర్యాలీ, డీజేలు పెట్టి బైక్ ర్యాలీలు చేయడం, బాణాసంచాలు కాల్చడం, ప్రజలు ఒకే చోట గుమిగూడటం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఈనెల 5వ తేదీ వరకు ఎన్నికల కోడ్‌తో పాటు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. కావున ప్రజలు పోలీస్‌శాఖ వారికి సహకరించాలని కోరారు. మద్యం అమ్మకాలపై కూడా నిషేధం ఉందని తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకూ ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుటామని పేర్కొన్నారు.

కొత్తగూడెం : కొత్తగూడెం 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 5 వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుదని కొత్తగూడెం 1టౌన్ సీఐ ఎం.కరుణాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు, వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలకు తెలియజేయునది ఏమనగా, కొత్తగూడెం అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో భాగంగా ఆదివారం ఉదయం నుండి ఎన్నికల లెక్కింపు కార్యక్రమం జరుగుతున్నందున ఎటువంటి విజయోత్సవ ర్యాలీ, డీజేలు పెట్టి బైక్ ర్యాలీలు చేయడం, బాణాసంచాలు కాల్చడం, ప్రజలు ఒకే చోట గుమ్ముకూడటం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఈనెల 5వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, 144 సెక్షన్ అమల్లో ఉందని ప్రజలకు తెలిపారు. కావున ప్రజలు పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు.

కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

నవతెలంగాణ-పాల్వంచ



కౌంటింగ్ నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శనివారం పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించనున్న ఐదు నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియ ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ సాయుధ బలగాల పహారా చేపట్టినట్లు చెప్పారు. కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమలలో ఉంటుందని చెప్పారు. ఐదు నియోజకవర్గాల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించుటకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు ప్రతి నియోజకవర్గానికి 14 టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సాయుధ బలగాలతో పహారా ఏర్పాటు చేశామని చెప్పారు. ఎలాంటి అనుమానాలకు తావులేకుండా స్ట్రాంగ్ రూంలతో పాటు వాటి పరిసరాలను అనుక్షణం నిశిత పరిశీలనకు సీసీ కెమెరాలను అమర్చి మానిటర్ల ద్వారా పర్యవేక్షణ జరిపిస్తున్నామన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుండి సోమవారం ఉదయం 6.00 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి ఇతరులెవరూ లోనికి వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టామని చెప్పారు. కౌంటింగ్ ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. స్ట్రాంగ్ రూమ్‌లకు ఏర్పాటు చేసిన సీల్స్ పరిశీలించారు.కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలలో ఏర్పాటు చేసిన బారికేడ్లను పరిశీలించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, కౌంటింగ్ టేబుల్స్, ఇతర అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. మీడియా కేంద్రం, అల్పాహారం, భోజన ఏర్పాట్లును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు ప్రతిక్ జైన్, రాంబాబు, మంగిలాల్, శిరీష, కార్తీక్, డిఆర్డీఓ మధుసూదన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాలిక మృతి

ఆర్థిక సహాయం అందజేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు

నవతెలంగాణ-పినపాక



పినపాక మండలం సీతారాంపురం గ్రామ పంచాయతీ పరిధిలో బొమ్మరాజుపల్లి గ్రామంలో కొమరం జోష్నశ్రీ(11) అనే బాలిక అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందింది. ఆ బాలిక కుటుంబం అంత్యక్రియలకు సైతం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్న విషయం ప్రెస్ క్లబ్ సభ్యులు గుమాసు శంకర్ ద్వారా తెలుసుకున్న జర్నలిస్టులు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సహాయాన్ని జర్నలిస్ట్ లు బృహస్పతి, గుమాసు శంకర్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. దాతలకు మృతురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. పేద కుటుంబాలకు అండగా ఉంటామని ప్రెస్ క్లబ్ సభ్యులు శ్రీరామ్ బృహస్పతి తెలియజేశారు.

నేటితో ఎన్నికల ఉత్కంఠకు తెర

గెలుపుపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల ధీమా

కాంగ్రెస్ కే విజయ అవకాశాలు

నవతెలంగాణ-అశ్వాపురం




గత నెల 30వ తేదీన జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఉత్కంఠానికి ఆదివారంతో తెరపడనుంది. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు వారి భవితవ్యం ఏంటనే అంశం మరికొన్ని గంటల్లోనే తేలనుంది. అయితే ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన అభ్యర్థులు తమకు విజయం దక్కుతుందంటే, తమకే విజయం వరిస్తుందని ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎన్నికలలో ప్రజల నాడి కాంగ్రెస్‌కే అధికంగా ఉందని పలువురు రాజకీయ విశ్లేషకులు బాహాటంగానే చెబుతున్నారు.

కాంగ్రెస్ కే విజయవకాశాలు అధికమంటున్న విశ్లేషకులు

పినపాక నియోజకవర్గానికి పోటీ చేసిన ప్రధాన పార్టీ లైన కాంగ్రెస్, బీఆర్ఎస్ నెల రోజులుగా హోరా హోరిన ప్రచారాలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులైన పినపాక అభ్యర్థి రేగా కాంతారావు, భద్రాచలం అభ్యర్థి తెల్ల వెంకటరావు పక్షాన వారి విజయాన్ని కోరుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం నియోజకవర్గంలోని లక్ష్మీపురం గ్రామంలో బహిరంగ సభకు హాజరై భారీ ఎత్తున ఉపన్యాసాలు చేశారు. ఇక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు విజయాన్ని కోరుతూ మణుగూరు పట్టణంలో ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ కార్నర్ రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. వారి అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. ఇదంతా ఒకటైతే ఎన్నికల సమయం దగ్గర పడుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతూ వచ్చింది. బీఆర్ఎస్ అభ్యర్థి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసినప్పటికీ ప్రజల్లో మాత్రం పార్టీ పట్ల సానుకూలత లేకుండా పోయిందని తెలుస్తుంది. ఇక పోలింగ్ సమయం దగ్గర పడే నాటికి కాంగ్రెస్‌కు ప్రజల మద్దతు మరింత పెరిగి విజయవకాశాలను తీసుకొచ్చి పెట్టిందని విశ్లేషకులు అంటున్నారు. బిఆర్ఎస్‌కు ప్రజల్లో మద్దతు తగ్గడానికి కొందరు స్థానిక నాయకుల వైఫల్యాలే కారణమని పలువురు అంటున్నారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ గెలుపుకు అన్ని విధాల దోహదపడి నేడు విజయ అవకాశాలను చేజిక్కించుకోనిందని ప్రజలు అంటున్నారు. మరికొన్ని గంటల్లో ప్రజల తీర్పు ఎవరి పక్షాన ఇస్తారో వేచి చూడాల్సిందే.

మేకపోతు గాంభీర్యాలు



- మార్పో..! ఓర్పో..!

- నేడు తేలిపోతుంది

నవతెలంగాణ-సత్తుపల్లి రూరల్

తెలంగాణ ప్రజలు అధికార బీఆర్ఎస్ పార్టీ పట్ల మార్పు కోరుకుంటున్నారని, అయిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మాత్రం మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తుంది. ఊహించని రీతిలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు చూపిస్తున్న మక్కువతో ఆ పార్టీ శ్రేణులు ఉక్కిరి బిక్కిరి అయిపోతున్నారని ఆ పార్టీ ల పట్ల ప్రజలు అసలు తీర్పు ఏమిటన్నది ఈ రోజు తేలిపోతుంది. గత పది సంవత్సరాలుగా తెలంగాణ ప్రజలు కేసీఆర్ ప్రభుత్వంతో పెద్దగా ఇబ్బంది రాకపోయినా, కానీ ఏదో తెలియని అసంతృప్తి వుంది. రాష్ట్ర సాధన అనేది నీళ్ళు, నిధులు, నియామకాలు అనే అంశంతో ఎందరో బలిదానాలు చేసిన ఫలితం. ఇంకా కొంతలో కొంతైనా పూర్తి కాలేదనేది కొందరి అసంతృప్తికి కారణం కావచ్చు. కానీ, సామాన్య ప్రజల దృష్టితో చూస్తే చాలా వరకు గత ప్రభుత్వాల కంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎక్కువ వర్గాల ప్రజలకు కేసీఆర్ ప్రభుత్వం పర్వాలేదు అనే వాదన వినిపిస్తుంది. అయితే కేసీఆర్ తనదైన తెలివి తేటలతో ఎన్నికల్లో గెలవడానికి తనదగ్గర తంత్రాలు, అస్త్రాలు వంటివి చాలా వున్నాయి. అతినమ్మకంతో, మొట్ట మొదటగా, కమ్యూనిస్టులను దూరం చేసుకోవడం, ఎన్నికలు ముందు బీసీలకు, మైనారిటీ తదితరులకు లక్ష రూపాయలు లోను అని ఆయా వర్గాల వారిని ఉరుకులు పరుకులు పెట్టించి చివరకు గ్రామానికి ఇద్దరకీ, ముగ్గురుకి ఇచ్చి మళ్ళీ ఇస్తామని చెప్పడం, గృహలక్ష్మి పథకం అంటూ వట్టి మంజూరు పత్రాలు లబ్ధిదారులు చేతిలో పెట్టడం, దళిత వర్గానికి కేసీఆర్ మొట్ట మొదటిసారి ఇచ్చిన ఏమీ ముఖ్యమంత్రి పదవి, మూడు ఎకరాలు సాగు భూమి ఇవ్వకుండా మాట తప్పటం, దళిత బంధు పథకంతో మరొక సారి దళితులకు ఆశ చూపి పైగా ఎన్నికలు ముందు దళిత బంధు పథకం కొన్ని నియోజక వర్గాల లో మాత్రమే ప్రత్యేకంగా దళితులందరకి ఇస్తానని అధికారులు, ప్రజాప్రతినిధులు సహకారంతో లబ్ధిదారులను అనవసరంగా పరుగులు పెట్టించడం, ఆ పార్టీ స్థానిక నాయుకులు గ్రామాలలో అత్యుత్సాహంతో మరో రెండు అడుగులు ముందుకేసి, కొంతమంది దళిత కుటుంబాల చేత ప్రమాణాలు, హామీ పత్రాలు రాయించుకొనే ప్రయత్నంలాంటి కొన్ని జిమ్మిక్కులతో కేసీఆర్ ప్రభుత్వం అత్యూత్సాహం చూపించిన తీరు, ఇప్పటివరకు గ్యాస్ ధరలు ఆకాశానికి ఎగబాకుతున్నా, నోరు మెదపని కేసీఆర్, కాంగ్రెస్ ఎన్నికల హామీల పట్టిని చూసి కాపీకొట్టారు. కేసీఆర్ ప్రభుత్వం పట్ల మార్పు కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లుగా కనిపిస్తుంది.

దీనికి మొదలు మునుగోడులో మతోన్మాద బీజేపీని కమ్యూనిస్టుల సహాయంతో ఓడించి కూడా అది కేసీఆర్ ఒక్కరి బలమేనని, ఎర్రజెండా పార్టీలంటే ఎక్కడున్నాయి, అనే తేలిక భావంతో తప్పటడుగు వేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ ముందుకు రావడంతో తెలంగాణలో కమ్యూనిస్టుల రాజకీయ ఎత్తులు ఫలించడంతో బీజేపీ పార్టీ ఊసేలేకుండా పోవడంతో కొంతమంది బిఆర్ఎస్ పార్టీ నాయుకులు బీజేపీ బాటకు బదులు కాంగ్రెస్ బాట పట్టడం అన్నది బహిరంగ రహస్యం గాదా..! జనం నాడి వంద శాతం తెలిసిన, రాజకీయ చాణిక్యుడు గా పేరు తెచ్చుకొన్న కేసీఆర్ సైతం.. కారుకి ట్రబుల్ వచ్చి బిఆర్ఎస్ పార్టీ మొత్తం చివరకి చావు అంచులు వరకు వెళ్ళి వెంటిలేటర్ పైనుండి చావు బతుకుల మధ్య కొట్టు మీట్టాడుకొనే పరిస్థితికి చేరుకున్నట్లు కొందరి అభిప్రాయం.

ఏది ఏమైనా ఈ గండం నుంచి అధికార బిఆర్ఎస్ పార్టీ బయట పడటం అంటూ, ఒక వేళా జరిగిందంటే దానికి కారణం ఒకే ఒక్కటి కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీని వీడి ఎప్పటికి పోనీ నాయకత్వం, కుమ్ములాట, అనఖ్యత, చాలా కాలంగా అధికార దాహంతో ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ పడి, గతంలో ప్రజల్ని వికసించిన రోజులు గుర్తుకు వచ్చినా, ప్రస్తుత నాయుకులలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి, డా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి లాంటి నాయుకులు కానరావడం లేదు గదా అనే ఆలోచన మదిలోకి వచ్చిన, అసలు నాయకత్వంపైన అపనమ్మకం కలిగి చివరి క్షణాలలో ప్రజలలో 'ముక్కుకోసిన మునుపటోడే నయ్యం' అనే పాత సామెత, పొరపాటున గుర్తుకు వచ్చి, ఓటర్ల గుండెల్లో గుబులు పుట్టి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ గుర్తుకు వచ్చి కారు గుర్తుకు ఓటేస్తే తప్ప, ప్రస్తుత పరిస్థితిలో కేసీఆర్ ప్రభుత్వం 'చావు దప్పి కన్ను లోట్ట బోయినట్లుగానైన బోటబోటి సీట్లతో సరే, తిరిగి అధికారం చేపట్టే అవకాశం లేకపోలేదు.

రాష్ట్రంలోను, సత్తుపల్లి నియోజకవర్గం లోను కను చూపు మేరలో కనిపించడం లేదనేది కొన్ని వర్గాల ప్రజానీకం నుంచి సర్వదావినిపిస్తున్నది. ఇది తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మొట్టమొదటి సారి ఊహకందని విధంగా రాష్ట్ర ప్రజలలో కాంగ్రెస్ పార్టీ పట్ల వచ్చిన గొప్ప మార్పు గా చెప్పక తప్పదని కొందరి అభిప్రాయం. ఇది మార్పు కాదు కాస్త ఓర్పు పట్టండి అంటూ అధికార బిఆర్ఎస్ పార్టీ పాలకుల వాదన. ఇది కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ పట్ల నమ్మకం తో నూటికి నూరు శాతం ప్రజలలో వచ్చిన మార్పు అంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఏది ఏమైనప్పటికి ఆ రెండు పార్టీ లు అధికారం, వంద శాతం మాదంటే, మాదేనంటూ మేకపోతు గాంభీర్యాలతో అధికారం చేపట్టడానికి రంగం సిద్ధం చేసుకోని సంసిద్ధంగా వున్నాయి. అయితే ఈ రెండు పార్టీ లలో ఏది అధికారపిఠాన్ని దక్కించు కొంటుందో.. ! ఏది ప్రతిపక్షంతో సరి పెట్టుకొంటుందో..! అన్నది నేడు తేలి పోనుందిగా అంటూ, ఆ క్షణాల కోసం ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సర్వదా ఊపిరి బిగ పట్టుకోని మరి చూస్తా వున్నారు.

తొలితరం సీపీఐ(ఎం) మహిళ నాయకురాలు, శతాధిక వృద్ధురాలు మృతి

చివరి ఓటు కూడా సీపీఐ(ఎం) అభ్యర్థికే

నవతెలంగాణ-బోనకల్

మండల పరిధిలోనే పెద్ద బీరవల్లి గ్రామానికి చెందిన తొలితరం ఐద్వా, సీపీఐ(ఎం) మహిళా నాయకురాలు, శతాధిక వృద్ధురాలు ఎర్ర నాగులు వెంకట నరసమ్మ (105) అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. మృతురాలికి ఎనిమిది మంది కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వెంకట నరసమ్మ మొట్టమొదటిగా కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థికే ఓటు వేసింది. తన చివరి ఓటు కూడా సిపిఎం మధిర నియోజకవర్గ అభ్యర్థి భాస్కర్ కే తన ఓటు వేసి మృతి చెందింది. వెంకట నరసమ్మ చిన్నతనం నుంచే కమ్యూనిస్టు భావాలు కలిగి ఉంది. పెద్ద బీరవల్లిలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసింది. 1964 కమ్యూనిస్టు పార్టీ చీలిక అనంతరం సిపిఎం లో చేరింది. ఆ రోజు నుంచి నేటి వరకు స్థానిక సంస్థల



నుంచి పార్లమెంటు ఎన్నికల వరకు సిపిఎం అభ్యర్థికే ఓటు వేసుకుంటూ వస్తుంది. ఆమె జీవితకాలంలో ఇతర పార్టీలు అనేక ప్రలోభాలకు గురిచేసిన లొంగకుండా నీతి నిజాయితీగా కట్టుబడి ఉండి సిపిఎం అభివృద్ధి కోసం



కృషి చేశారు. సిపిఎం, ఐద్వా ఆధ్వర్యంలో జరిగిన అనేక ఆందోళనలు, పోరాటాలలో చురుకుగా పాల్గొనేది. సిపిఎం అంటే తన ప్రాణంగా భావిస్తూ వచ్చింది. మృతదేహాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు పెద్దబీర వల్ల సర్పంచ్ ఆళ్ల పుల్లమ్మ ఎంపీటీసీ కర్లకుంట దేవమణి, సిపిఎం వైరా మండల కమిటీ సభ్యులు బాజోజు రమణ సిపిఎం నాయకులు ఆళ్ల ప్రసాద్, మాదినేని నరసింహారావు, పెద్దపోలు కోటేశ్వరరావు, కోనంగి వేణు తదితరులు మతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

మృతుని భార్యకు 2 లక్షల చెక్కు అందజేత

నవతెలంగాణ-ఎర్రుపాలెం

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు నైట్ వాచ్ మెన్‌గా విధులు నిర్వహిస్తూ గత కొద్ది రోజుల క్రితం పాముల వెంకటరత్నం మృతి చెందారు. మృతి చెందిన పాముల వెంకటరత్నంకు ప్రభుత్వం నుండి మంజూ రు చేసిన గ్రాట్యూటీ అమౌంటు రెండు లక్షల రూపా యల చెక్కును ఉద్యోగి భార్య లక్ష్మి కి ఆలయ కార్య ని ర్వహణ అధికారి కొత్తూరు జగన్మోహన్రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ విజయకుమారి, కృష్ణ ప్రసాద్, వంశి, పాల్గొన్నారు.

అండర్‌పాస్ రహదారిని సందర్శించిన రైతు సంఘం నాయకులు

నవతెలంగాణ-ముదిగొండ

మండల పరిధిలో వెంకటాపురం ఎన్ఎస్పి కాలువ వద్ద జాతీయ రహదారి వద్ద నిర్మాణమవుతున్న అండర్‌పాస్ రహదారిని శనివారం రైతు సంఘం నాయకులు పరిశీలించారు. గతంలో ఈ రహదారిలో రైతులు పొలాలకెళ్ళేందుకు దారి ఉంది. కేంద్ర ప్రభుత్వం నుండి



కోదాడ నుండి కొరివి వరకు జాతీయ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేయటంతో అండర్పాస్ మూసి వేయడంతో, రైతులు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతాయని అండర్పాస్ ఇవ్వాలని గత సంవత్సరం నుండి రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించిన విషయం విధితమే. రైతుల అండర్పాస్ ఇవ్వాలని నవతెలంగాణ దినపత్రికలో గతంలోని కథనాలు ప్రచురించిన విషయం కూడా విధితమే.రైతుల ఆందోళనకు దిగివచ్చిన జాతీయ రహదారి కాంట్రాక్టర్,అండర్ పాస్ నిర్మాణానికి ప్రభుత్వ అధికారులతో మాట్లాడి అనుమతి ఇచ్చారు.ప్రస్తుతం అండర్పాస్ నిర్మాణం కొనసాగుతుంది. దీంతో రైతుల ఇబ్బందులు తొలిగిపోనున్నాయి. రైతులు హర్షం వెళ్లబుచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు కందుల భాస్కరరావు, నాయకులు పోనుకుల రవిశేఖర్, ఆలకుంట ఉపేందర్, తోటకూరి పాపారావు, పుచ్చకాయల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలకు అనుమతి లేదు

రెచ్చగొట్టె ప్రసంగాలు వద్దు -ఎస్సై పుష్పాల రామారావు

నవతెలంగాణ-కారేపల్లి



ఎన్నికల కౌంటింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం ఎలాంటి ర్యాలీలు విజయోత్సవాలకు అనుమతి లేదని కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఎలక్షన్ కౌంటింగ్ దృష్ట్యా ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. ఎలక్షన్ కమీషన్ అనుమతి లేకుండా రాజకీయ ర్యాలీ తీయరాదని, డీజేలు ఉపయోగించటం, బాణాసంచా కాల్చటం చేయకూడదన్నారు. నల్గురి కంటే ఎక్కవ మంది గుమికూడి ఉండవద్దని, ప్రత్యర్థులను రెచ్చగొట్టె ప్రసంగాలు చేయవద్దని కోరారు. 144 సెక్షన్ అత్రికమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇంటి స్థల వివాదమై తమ్ముడిపై అన్న దాడి

నవతెలంగాణ-కారేపల్లి

ఇంటి స్థల విషయమై అన్నదమ్ముల మధ్య వివాదం జరిగి తమ్ముడిపై అన్న దాడి చేసిన ఘటన కారేపల్లి మండలం మంగళితండాలో చోటుచేసుకుంది. కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళితండాకు చెందిన పిల్లలమర్రి లక్ష్మన్, పిల్లలమర్రి వీరన్నలు అన్నదమ్ములు లక్షణ్‌కు చెందిన ఇంటి స్థలంలో అన్న వీరన్న వరి గడ్డి వాము పెడుతుండగా అన్నదమ్ముల మధ్య వాగ్వివాదం జరిగింది. కోపగించుకున్న అన్న పిల్లలమర్రి వీరన్న అతని కుమారుడు పిల్లలమర్రి నరేందర్‌లు లక్షణ్‌పై కర్రతో దాడి చేయటంతో లక్షణ్ కు గాయాలైనాయి. బాధితుడు ఇచ్చిన పిర్యాదు మేరకు పిల్లలమర్రి వీరన్న, పిల్లలమర్రి నరేందర్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు.

సంబరాలు చేయాలన్న పోలీస్ శాఖ అనుమతులు తప్పనిసరి

నవతెలంగాణ-జూలూరుపాడు

మండల ప్రజలు పోలీసు యంత్రాంగానికి సహకరించి పోలింగ్ ప్రక్రియను విజయవంతం చేశారు. ఎలక్షన్ కోడ్ ఐదో తారీకు వరకు అమలులో ఉంటుందని ఆదివారం రోజు ఎన్నికల ఫలితాలు రానున్నాయి. కావున ఏ పార్టీ వారు గెలిచిన పరస్పరం అందరూ ప్రశాంత వాతావరణంలో సహకరించుకోవాలని, ఎన్నికల్లో గెలిచిన ఏ పార్టీ వారైనా విజయోత్సవ ర్యాలీలు, సంబరాలు, బాణాసంచ కాల్చుటకు సంబంధిత అధికారుల, పోలీసు శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, జూలూరుపాడు సీఐ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం

నవతెలంగాణ-మధిర

శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం వర్తక సంఘంలో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అన్న గోవిందం కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమానికి అన్నదానం దాతలు కీర్తిశేషులు గార్లపాటి చంద్ర రావు, జ్ఞాపకార్థం వారి కుమారుడు - కోడలు పురుషోత్తమరావు - అరుణ కీర్తిశేషులు కాలం శశిరేఖ జ్ఞాపకార్థం వారి భర్త కాలం వీరభద్రం స్వర్గీయ దంపతులు తుమ్మేపల్లి సూర్యనారాయణ-అనసూయమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు వెంకటేశ్వరరావు-పద్మావతి వారి ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



గాయపడిన వ్యక్తులను పరామర్శించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్

నవతెలంగాణ-మధిర

శాసన సభ ఎన్నికలు సందర్భంగా వంగవీడు గ్రామంలో రెండు పార్టీ వర్గాల మధ్య ఘర్షణలో సిద్దిపోగు గురవయ్య అనే వ్యక్తిపై వ్యక్తిగత దూషణకు దిగి భౌతిక దాడి చేసి గాయ పర్చగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలోమధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు, ఒబుల లక్ష్మారెడ్డి, ఓబుల శ్రీనివాసరెడ్డి, చెరుకూరి సురేష్ సిద్దిపోగు ప్రసాద్, దర్శి కృష్ణ, భూక్యా రాంబాబు, మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ధరలు పెరుగుదల, నిరుద్యోగం, రైతుకు కనీస మద్దతు ధరపై పార్లమెంట్‌లో చర్చించాలి

- శీతాకాల సమావేశాల్లో ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకుంటాం
- ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్ గళం
- పార్లమెంటరీ అఖిల పక్ష సమావేశంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

సోమవారం నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీలోని పార్లమెంటరీ లైబ్రరీ భవనంలో శనివారం జరిగిన అఖిల పక్ష సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ తరపున పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. శీతాకాల సమావేశాల్లో చేపట్టే ముఖ్యమైన అంశాలను చర్చించడానికి. ఉభయ సభలు సజావుగా సాగేందుకు ఉద్దేశించిన ఈ ఆల్ పార్టీ మీటింగ్‌లో నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేశారు. ధరలు పెరుగుదల , నిరుద్యోగ సమస్య, కేంద్ర - రాష్ట్ర సంబంధాలు, ప్రజా సమస్యలపై చర్చించడం తో పాటు రైతుకు కనీస మద్దతు ధరకు సంబంధించిన చట్టాలపై ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాలని అఖిలపక్ష సమావేశంలో కేంద్రాన్ని పట్టుబట్టినట్లు నామ నాగేశ్వరరావు తెలిపారు. కేవలం బిల్లులపైనే కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై చర్చించాలని కేంద్రాన్ని కోరామని చెప్పారు. తెలంగాణాకు సంబంధించి పెండింగులో ఉన్న నిధులను విడుదల చేయాలని నామ నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు.ధరలు పెరుగుదలతో ప్రజలు బతుకులు దుర్భరంగా మారాయని, ఆకాశాన్నంటిన ధరలను తగ్గించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. నిరుద్యోగంతో యువత అల్లాడిపోతుందని, తక్షణమే ఈ అంశంపై కూడా ప్రధానంగా చర్చించాలని కేంద్రాన్ని కోరినట్లు నామ పేర్కొన్నారు. కనీస మద్దతు ధరకు సంబంధించిన చట్టంపై కీలక చర్చ జరిపి, రైతులను ఆదుకోవాలని నామ నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు.

పేద విద్యార్థికి రూ.50వేల ఆర్థికసాయం



నవతెలంగాణ ఖమ్మం

నగరంలోని బుగ్గవీటి క్యాన్సర్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ బుగ్గవీటి నరసింహారావు 3వ వర్థంతి సందర్భంగా బుగ్గవీటి నరసింహారావు సతీమణి సరళ పేద విద్యార్థికి 50వేలు ఆర్థిక సహాయం చేశారు. శనివారం ఖమ్మంలోని బుగ్గవీటి క్యాన్సర్ హాస్పిటల్ జరిగిన కార్యక్రమంలో ఖమ్మంరూరల్ మండలం ఎం వెంకటాయపాలెంకి చెందిన నంద్ర వెంకయ్య మనవడు రామారావు కుమారుడు సాయికిరణ్ ఎంబిబిఎస్ రెండో సంవత్సరం చదువుతుండగా వారు నిరుపేద కుటుంబం కావటంతో విషయం తెలుసుకున్న బుగ్గవీటి సరళ, సీపీఐ(ఎం) ఖమ్మంరూరల్ మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థికి ఆర్థికసాయంతో పాటు ప్రతినెల ఇంటి అద్దె, ఇతర మెయింటెనెన్స్ కోసం ఐదు వేల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బుగ్గవీటి క్యాన్సర్ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం, వినికిడి లోపం ఉన్న పిల్లలకు ఉచిత వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఖమ్మంలో 5 సంవత్సరాలుగా మూడు జిల్లాల ప్రజానీకానికి చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన అన్ని రకముల వ్యాధులకు వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. వ్యవస్థాపకులు డాక్టర్ బుగ్గవీటి నరసింహారావు డిసెంబర్ 2న తుదిశ్వాస విడవడం బాధాకరమైన విషయం..వారి ఆశయాలకు అనుగుణంగా హాస్పిటల్ను నడిపిస్తూ.. వారి సారథ్యంలో వైద్య సేవలు అందించిన సీనియర్ చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ జి. హరిప్రసాద్ ప్రతి రోజు మా బుగ్గవీటి హాస్పిటల్లో అదే స్థాయిలో వైద్య సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందుచున్నారని తెలిపారు. ప్రతీ నెలా మొదటి, మూడవ గురువారంలో డాక్టర్ బుగ్గవీటి నరసింహారావు కుమారుడైన డాక్టర్ బుగ్గవీటి రాహుల ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులచే వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. తమ కోడలు డాక్టర్ పి.గ్రీష్మ 5 సంవత్సరాలలోపు వయస్సు గల మాటలు రాని వినికిడి లోపం ఉన్న పిల్లలకు ఉచిత వైద్యం అందిస్తున్నామని తెలిపారు. హాస్పిటల్ వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ బుగ్గవీటి నరసింహారావు 3వ వర్ధంతి శనివారం ఉచిత కన్సల్టేషన్ సౌకర్యం అందించామని చెప్పారు.

ముమ్మరంగా వరి కోతలు

- వెంటాడుతున్న తుఫాను
- గతం కంటే తగ్గిన దిగుబడి

నవతెలంగాణ-కల్లూరు

నెలరోజుల పాటు అసెంబ్లీ ఎన్నికలు సంబంధించి ప్రచారాలు బిజీబిజీగా ఉన్న రైతులు నాయకులు అసెంబ్లీ పోలింగ్ ముగిసిన వెంటనే వ్యవసాయ పనులు ముమ్మరం చేశారు. మరోవైపు బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడుతుందని వాతావరణం శాఖ ప్రకటించడంతో అరకొర పండిన ధాన్యాన్ని వన్ను చేసుకొని అమ్ముకోవాలని రైతులు పనులు ముమ్మరం చేశారు. ఈ ఖరీఫ్ సీజన్లో పంటల సాగుకు వాతావరణం అనుకూలించకపోవడం వర్షాలు పడకపోవడంతో ఎన్నో కష్టాలు పడి కొంతమేరకైనా పంటను పండించాలని లక్ష్యంతో రైతులు మునుపు ఎన్నడూ లేని విధంగా శ్రమించాల్సి వచ్చింది. గత 15 సంవత్సరాల కాలంలో ఎప్పుడు ఇలాంటి పరిస్థితులు చూడలేదని రైతులంటున్నారు. ప్రారంభంలో వర్షాలు పడి తర్వాత కనుమరుగు కావడం రైతులకు శాపంగా మారింది. దీంతో నీటి వసతి ఉన్న రైతులు పంటను పండించారు. ఇంజన్లు పెట్టి పైపులు ద్వారా నీటిని పంపింగ్ చేసి పంటలు పండించడం జరిగింది. ముందుగా వేసిన వరి నాట్లకు దిగుబడి కాస్త ఆశించదగినగా 35 నుండి 40 బస్తాలు దిగుబడి రాగా ఆలస్యంగా చేసిన వరి నాట్లు దిగుబడి తగ్గింది. ఎకరానికి 30 బస్తాలు దిగుబడి రావటంతో రైతు నిరాశ పడ్డారు. పంట కోతకు వచ్చినప్పటికీ నిలువుపైనే వరి ధాన్యం బాగా ఎండిపోవడం మరోవైపు బంగాళాఖాతంలో తుఫాను మచిలీపట్నం కేంద్రంగా తీరం దాటి అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటించటంతో రైతుల



ఆందోళన మొదలైంది. గత రెండు రోజుల నుండి గ్రామాల్లో వరి కోత మిషన్లు ముమ్మరంగా కోతలు కోసి ధాన్యాన్ని అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారు.

బయట మార్కెట్ వైపు మొగ్గు చూపుతున్న రైతన్నలు

ఖరీఫ్‌లో సాగు చేస్తున్న వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతూ ఉండటం బయట వ్యాపారస్తులు కూడా ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కింటా ధాన్యం రూ.2260 కొనుగోలు చేస్తున్నారు. ఎఫ్సీఐ నిబంధన ప్రకారం తేమ, తాలు, బెరుకులు అన్ని నిబంధనల ప్రకారం ఉంటేనే కొనుగోలు చేస్తారు. అయితే ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు నాటు కంటే



వెదజల్లే పద్ధతిలో సాగు చేయటం జరిగింది. దీంతో బెరుకులెక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీనితోడు బయట మార్కెట్లో కూడా పచ్చి వడ్లనే కొనుగోలు చేయటంతో ధర కూడా రైతుకనుకూలంగా ఉండటంతో రైతులు పొలాల దగ్గరే కోసనీ కోసినట్టు కాటా వేస్తున్నారు. 77 కేజీలు బస్తా రూ.1550 నుండి రూ.1580 వరకు ధర పెడుతున్నారు. కేజీ వచ్చి 22 రూపాయలు పడుతుంది. దీనికి తోడు ఆరబెట్టటే ఖర్చు కాటా కూలి, 40 కేజీ టిక్కీకి 20, ఆరబెడితే పోయే తరుగు బస్తాకు నాలుగు కేజీల పైన మొత్తం కలిపి రైతుకు వంద రూపాయలు ఖర్చు మిగులుతుంది. అదే ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమ్మితే కేజీ 22 రూపాయలు పడుతుంది. దీన్ని తోడు కాటా కూలి కూడా రైతే భరించాలి, ధాన్యం ఆరబోయడానికి శ్రమతో పాటు ధాన్యం తరిగిపోతుంది. విధంగా ఎటు చూసినా కొనుగోలు కేంద్రం కంటే బయట మార్కెట్‌లోనే ఎక్కువ ధర పడుతుంది. ప్రైవేట్ వ్యాపారస్తులు కూడా ధాన్యాన్ని పోటీపడి కొంటున్నారు. ప్రభుత్వం ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో ప్రైవేట్ మార్కెట్లో ధర తగ్గకుండా, దోహతపడుతుంది. ప్రతి సంవత్సరం కొనుగోలు కేంద్రాల ఆలస్యంగా ప్రారంభించడంతో వరి కోతలు ప్రారంభించినప్పుడు ధర ఎక్కువగా పెట్టి వరి కోతల ముమ్మరం కాగానే ధర తగ్గించేవారు. ఈ ఖరీఫ్‌లో పంట కూడా తక్కువగా ఉండటం కొనుగోలు కేంద్రాలు ముందే తెరవటంతో పచ్చిధాన్యం ధర కూడా తగ్గించకుండా వ్యాపారులు కొనుగోలు చేయటం వల్ల రైతులకు మేలు జరుగుతుంది. అందువల్లే రైతులు ప్రైవేట్ మార్కెట్ వైపే మొగ్గు చూపుతున్నారు. మొత్తం మీద ఈ ఖరీఫ్లో కొంత పంట నష్టం జరిగిన మిగిలిన పంట ఖర్చులు రావడంతో రైతులు కొంత ఉపశమనం చెందారు.



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మృతి

నివాళులర్పించిన తమ్మినేని

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

మండలంలోని గోళ్లపాడు గ్రామానికి చెందిన ఏనుగు సీతారామరెడ్డి(82) నవంబర్ 30న ఓటు వేసి ఇంటికి రాగానే మృతి చెందారు. సీతారామిరెడ్డి మృతదేహాన్ని శనివారం సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సందర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతునికి భార్య అరుణమ్మ, కుమారుడు ఏనుగు వీరారెడ్డి ఉన్నారు. కుమారుడు అమెరికాలో ఉంటున్నాడు. కుమారుడు వచ్చే వరకు మృతదేహాన్ని ఖననం చేయకుండా ఉంచారు. సీతారాంరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాలర్పించిన వారిలో సిపిఎం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు వడ్లమూడి నాగేశ్వరరావు, మద్ది వెంకటరెడ్డి, కొండం కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి, మద్ది మల్లారెడ్డి, మందాటి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు షాబాదు మాధవరెడ్డి, సిపిఎం నాయకులు చామకూరి రత్నం, చైతన్య తదితరులు ఉన్నారు.

మున్నేరులో వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

మండలంలోని నాయుడుపేట ప్రాంతంలోని మున్నేరులో ఓ వ్యక్తి మృతదేహం శనివారం లభ్యమైంది.వివరాల్లోకి వెలితే మున్నేరులో ఓ వ్యక్తి మృతదేహం నీటిలో ఉన్నదని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు అన్నం శ్రీనివాస్ సహాయంతో మృతదేహన్ని బయటకు తీశారు. సుమారు నాలుగురోజుల క్రింతం మున్నేరులో పడి ఉండటంతో గుర్తుపట్టలేని స్థితిలో కుళ్లి పోయి ఉంది. అతని జేబులో ఓటర్ కార్డు దొరికింది. దాని ఆధారంగా నాయుడుపేటకు చెందిన షేక్ యాకూబ్ పాషా (25) గుర్తించారు.అయితే యాకూబ్ పాషా మున్నేరులో ఎలా పడి మృతిచెందాడన్న విషయం తెలియలేదు. పోలీసులు మృతదేహన్ని ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలోని మార్చురికి తరలించారు. దీనికి సంబందించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఎవరైనా ఒక్కసారే

- అక్కడ కేసీఆర్... ఇక్కడ మెచ్చా
- గేలిచి నిలిస్తే రికార్డు బ్రేక్
- జారేకి అదృష్టం వరించెనా?

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

తెలంగాణ రాష్ట్రంలో అశ్వారావుపేట నియోజకవర్గం 118 వ నెంబర్‌లో ఉండటం చివరి నుండి రెండవ స్థానంలో ఉన్న రాష్ట్రంలో మాత్రం ఎన్నికల రికార్డు బ్రేక్‌లో మెదటి స్థానంలో ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రం ఉన్నపుడు కూడా రాష్ట్రంలో అధికారం ఏ పార్టీకి వచ్చిన దానికి భిన్నంగా ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి విజయం సాధించడం ఆనవాయితీగా అశ్వారావుపేట నియోజకవర్గంలో వస్తుంది. రాష్ట్రం విడిపోయి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న స్వారాష్ట్రంలో కూడా తీరు మారలేదు. అశ్వారావుపేట నియోజకవర్గంలో మాత్రం ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి గెలవడం ఆనవాయితీగా మారింది. రాష్ట్రం ఏర్పడిన తరువాత అయిన పరిస్థితులు మారతాయి అని అనుకున్న కొంత మంది రాజకీయ మేధావులు అంచనాలు కలలాగే మిగిలిపోతున్నాయి. గతంలో ఒకసారి గెలిచిన శాసన సభ్యులు తిరిగి రెండవసారి గెలిచిన దఖాలాలు ఇంత వరకు నియోజక వర్గంలో లేవు



అలా అని గెలిపించి ఎమ్మెల్యే గెలిచిన పార్టీలో 5 సంవత్సరాలు ఉన్న ధాఖాలలు కూడా లేవు. ఒక పార్టీ కోసం కార్యకర్తలు కష్టపడి పార్టీ జెండాలు మోసిన కార్యకర్తలకు విలువలు లేకుండా గెలిచిన అభ్యర్థి 5 సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉండకుండా అధికార పార్టీలోకి వెళ్లడంతో ఎవరు గెలిచిన పార్టీలో ఉండరు అనే నమ్మకం ప్రజల్లో దృఢంగా వుంది. అభ్యర్థి కోసం గ్రామాల్లో కష్టపడి తిరిగి



గుర్తులు చూపించి ప్రచారాలు చేసి ఎంతో కష్టపడితే గెలిచిన తరువాత చెప్పకుండా పక్క పార్టీలోకి వెళ్లడంతో పార్టీ సిద్ధాంతం కోసం పార్టీని నమ్ముకొని వున్న వ్యక్తులుకు ఒక్క పథకం కూడా రావడం లేదని అటు ఇటు తిరిగే మోసపూరిత నాయుకులుకు మాత్రమే రాజకీయ అండదండలు ఉంటున్నాయి అని పలువురు నికార్సు అయిన ఓటర్లు, లీడర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఒకసారి అయిన గెలిచిన ఎమ్మెల్యే రెండవసారి విజయం సాధించిన చరిత్ర ఇంతవరకు ఎవరికి లేదు. అదేవిధంగా ఉమ్మడి రాష్ట్ర ఉన్న దగ్గర నుండి కూడా వరుసగా మూడవసారి ముఖ్యమంత్రి అయిన చరిత్ర ఎవరికి లేదు అని రెండవ సారి మెచ్చా నాగేశ్వరావు విజయం సాధించి కేసీఆర్ గెలిచి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తె ఇద్దరది రికార్డు బ్రేక్ అని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో వచ్చిన అనవాయితి మళ్ళీ వస్తుందని.. ఇదే ప్రకారం ప్రజలు తీర్పు ఇస్తారని కాంగ్రెస్ కార్యకర్తలు ఎంతో నమ్మకంతో ఉత్సహంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారే గెలుపు ఎప్పుడో బ్యాలెట్‌లో నమోదు అయ్యిందని జారే అదినారాయణ గెలుపు విషయంలో సందేహాలు లేవని కాంగ్రెస్ కార్యకర్తలు ఇదే సిద్ధాంతాన్ని నమ్ముతూ మెజార్టీ పైనే దృష్టి పెట్టినాము అని పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు ఎంతో ఆనందంగా గ్రామాల్లో విజయోత్సవాలు కోసం ఎదురు చూస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఒకరు గెలిస్తే రాష్ట్ర రికార్డు మరొకరు గెలిస్తే నియోజకవర్గ అనవాయితి పునరావృతం అవుతుందని సామాన్య ప్రజలు వారి గెలుపులుపై ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

నేడు నరాలు తెగే ఉత్కంఠకు తెర

- అభ్యర్థుల భవితవ్యం నిర్ణయించనున్న ఈవీఎంలు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

గత నెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల కోసం ఎదురుచూస్తున్న నరాలు తెగే ఉత్కంఠకు నేడు తెర పడనుంది. భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం నుండి మూడు ప్రధాన పార్టీలకు చెందిన సిపిఐ(ఎం), కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులు కారం పుల్లయ్య, పొదెం వీరయ్య, తెల్లం వెంకట్రావు మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఎన్నికల్లో గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం నియోజకవర్గం 1 లక్ష 48 వేల 661 మంది ఓటర్లు ఉండగా 1 లక్ష 16 వేల 846 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నేడు పాల్వంచలో ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఓట్ల లెక్కింపు కోసం జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి



ప్రియాంక అలా ఆదేశాల మేరకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈవీఎంలో నిక్షితమైన ఓట్లు పోటీ చేసిన అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయించనున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు మండలాల వారీగా పోలైన ఓట్లను లెక్కించుకున్నారు. దీంతో గెలుపు ఓటములపై బేరీజు వేసుకున్న ఆయా రాజకీయ పార్టీలకు చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు నాయకులు, కార్యకర్తలు గెలుపు తమది అంటే తమదేనని గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.

కౌంటింగ్ కేంద్రం వెళ్లే దారిలో పోలీసులు ఆంక్షలు

- పాల్వంచ సీఐ వినయ్ కుమార్

నవతెలంగాణ-పాల్వంచ

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను ఆదివారం పాల్వంచ కే ఎస్ పి రోడ్ లోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో కొనసాగించడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని పాల్వంచ సీఐ వినయ్ కుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా స్థానిక అల్లూరి సెంటర్ నుండి కరకవాగు ఎంట్రెన్స్ లో గల భారత్ పెట్రోల్ బంక్ వరకు నో ఎంట్రీ జోన్ గా ప్రకటించడమైనది. నో ఎంట్రీ జోన్ లోకి ఎవరికి అనుమతి లేదు. ఎటువంటి వాహనాలు అనుమతించబడవని, ఎటువంటి రాకపోకలు చేయకూడదని హెచ్చరికలు జారీ చేయడమైనది. పాల్వంచ పట్టణ వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉన్నందున నలుగురు కంటే ఎక్కువగా ఎవరూ గుమ్మి కూడా వద్దని, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించవద్దని హెచ్చరించడమైనది. లిఅదేవిధంగా కరకవాగు, కిన్నెరసాని ఉలవనూరు తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు పాల్వంచ నవభారత్ ప్రాంతంలోని జెన్కో కాలనీ ఎదురుగా గల ప్రియదర్శి కాలనీ, సీతారాం పట్నం మీదుగా భారత్ పెట్రోల్ బంక్ ఏరియా నుండి కిన్నెరసాని వైపు ప్రయాణించాల్సి ఉంటుందిలి. లిసూరారం, పాండురంగాపురం రెడ్డిగూడెం తదితర ప్రాంతాలకు ప్రయాణించువారు సీ కాలనీ సెంటర్, అభ్యుదయ స్కూల్ సెంటర్, కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్ మీదుగా ప్రయాణాలను కొనసాగించవలసిందిగా కోరడమైనదిలి. పాల్వంచ మండల వ్యాప్తంగా మూడవ తేదీని డ్రైడేగా ప్రకటించామని,బార్లు వైన్ షాపులు బెల్ట్ షాపులు మద్యం విక్రయాలు నిర్వహించవద్దని హెచ్చరించడమైనది. ఎంట్రీ పాస్ కలిగిన వారిని(అభ్యర్థులు, ఏజెంట్లు, ఎన్నికల విధుల్లో ఉన్నవారు, అధికారులు) మాత్రమే నో ఎంట్రీ జోన్ లోకి అనుమతిస్తామని ఇతరులకు అనుమతి లేదని తెలిపారు.పోలీసు వారి సూచనలు ప్రతి ఒక్కరూ పాటించి సహకరించాలని, అతిక్రమించి వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

కాలుష్యాన్ని నియంత్రించడం ప్రతి ఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-మణుగూరు

కాలుష్యాన్ని నియంత్రించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు అన్నారు. శనివారం లయన్స్ క్లబ్ మణుగూరు ఆధ్వర్యంలో మణుగూరు డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు కాలుష్యం రకాలు కాలుష్య నివారణ పద్ధతులపై ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. విజేతలుగా సాగర్, రష్మిక, ఉమామహేశ్వరి, మహిమ జస్వంత్ నిలిచారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ గాజులు పూర్ణచంద్రరావు, సెక్రటరీ షేక్ మీరా, హుస్సేన్‌లు మాట్లాడుతూ 1984 డిసెంబర్ 2 మరియు3 తేదీలలో అర్ధరాత్రి భూపాల్ లో జరిగిన గ్యాస్ సంఘటన సందర్భంగా ప్రతి సంవత్సరం జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్ 2న నిర్వహిస్తున్నామని అన్నారు. కాలుష్యం అంటే ఏమిటి, కాలుష్య నివారణ చర్యలపై, పర్యావరణ పరిరక్షణపై డిగ్రీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కాలుష్యం ప్రపంచానికి పెనుముప్పు అని కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతతో కృషిచేసి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని డిగ్రీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ బి శ్రీనివాసు, ప్రెసిడెంట్ గాజుల పూర్ణచందర్, సెక్రటరీ షేక్ మీరా హుస్సేన్ ట్రెజరర్ ఆడబాలా నాగేశ్వరరావు, జిఎల్‌టి వైస్ కోఆర్డినేటర్, లియో క్లబ్ కోఆర్డినేటర్ గాజుల రమేష్ కాలేజీ లెక్చరర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఈవీఎంలో అభ్యర్థుల భవితవ్యం

- నేడు ఎన్నికల ఫలితాలు వెల్లడి

నవతెలంగాణ-ముదిగొండ

గత నెల 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధిర నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల వార్‌లో హోరా,హోరీగా పోటీపడి ప్రచారాలు, సభలు, ర్యాలీలు నిర్వహించిన ప్రధాన పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు భవితవ్యం ఈవీఎంలో నిక్షిప్తమై ఉన్నది. ఓటర్లు ఏ పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా చేసేందుకు మొగ్గు చూపారో అంతుపట్టని ఓటర్ నాడీ. గత మూడు పర్యాయాలుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలుపొందారు. మూడుసార్లు మల్లు భట్టి విక్రమార్కపై ఎన్నికల పోటీలో ఉండి ఓటమిపాలవుతున్నారు లింగాల కమల్ రాజు. నాలుగోసారి ఎన్నికల బరిలో నిలిచిన లింగాల ఈసారైనా... గట్టెక్కేనా..! అని నియోజకవర్గంలో సర్వత్ర ఉత్కంఠం నెలకొంది. నియోజకవర్గంలో 20 రోజులపాటు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించిన లింగాల ప్రచారం





పరిసమాప్తమైన పోలింగ్‌కు రెండు రోజులు ముందు పార్టీ మండల నాయకులు,గ్రామస్థాయి కార్యకర్తలు సానుభూతిపరులు ఎంతో ఆశగా ఉత్తేజంతో ఉన్న పార్టీ కార్యకర్తలు, నాయకులు ధన ప్రభావంపై లింగాల చేతులెత్తేయటంపై మండలం తోపాటు, నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉలిక్కిపాటుకు గురై నిత్తేజంతో,నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. చివరికి ఓటర్లకు లింగాల అందించిన ధనప్రభావం స్టఫ్, ఓటర్లకు సరిపోక డీలపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఓటర్ల పంచిన స్టఫ్ ముందు బీఆర్ఎస్ పార్టీ పంచిన స్టఫ్ ప్రభావం ఓటర్లపై పనిచేయలేదని తెలుస్తుంది. లింగాల, మల్లు భట్టి విక్రమార్క పోటీకి సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ దీటైన పోటీ ఇచ్చి ఓటర్లను ప్రభావితం చేశారు. డబ్బు రాజకీయాలకు దూరంగా ఉండి ప్రజా సమస్యలే ఏజెండాగా ముందుకెళ్లిన పాలడుగు భాస్కర్ మధిర తెరపై గట్టి పోటీ ఇచ్చారు. ప్రధాన ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులకు గుబులు రేకెత్తించారు. ఇదిలా ఉండగా మండలంలో 48.157 ఓటర్లు ఉండగా 42,620 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 88.50% పోలింగ్ జరిగింది. కాగా 2014, 2018 ఎన్నికల పోలింగ్ తో చూస్తే,ఈసారి పోలింగ్ శాతం తగ్గింది, పోలింగ్ జరిగిన సాయంత్రం నుండి నేటి వరకు పలు సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ పార్టీ మధిరతోపాటు రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టబోతుందని వెల్లడించాయి. ఈ నెల 3న ఎన్నికల ఫలితాలు రానున్నాయి. ఏదేమైనా ఏం జరిగిందో వేచి చూద్దాం.